ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, ఫిబ్రవరి 19, 2026 | సంపుటి - 22 | సంచిక 144 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికకు
# లైన్ క్లియర్

- స్టే ఎత్తివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ
- కిడ్నాపైన కౌన్సిలర్ యాదగిరి హాజరు
- స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్న కోర్టు




**హైదరాబాద్,ఫిబ్రవరి18(నినాదం):**

ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్ అయ్యింది. మున్సిపల్ ఎన్నికపై గతంలో ఉన్న స్టేను తెలంగాణ హైకోర్టు ఎత్తివేసింది. ఈసీ, కలెక్టర్ తుది నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇబ్రహీం పట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ ఎన్నికపై రెండు రోజుల క్రితమే హైకోర్టు స్టే విధించగా.. దాన్ని ఎత్తివేస్తూ న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది. ▸▸తరువాయి2లో..



## దేశ వ్యతిరేక శక్తులతో
## రాహుల్ మిలాఖత్

- తరచూ వారితో సమావేశం అవుతున్నారు
- విదేశీ పర్యటనల్లో ఇదే జరుగుతోంది
- కేంద్రమంత్రి కిరణ్ రిజజు సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, నినాదం:**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత , లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిరణ్ రిజజు తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్‌గాంధీకి భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. విదేశీ పర్యటనల సమయంలో విపక్షనేత వేర్పాటువాదులు, మావోయిస్టులు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ లాంటి వ్యక్తులతో సమావేశమవు తున్నారని అన్నారు. 6




6

## దేశవ్యాప్తంగా
## 37 రాజ్యసభ స్థానాలకు
# ఎన్నిక

- తెలంగాణలో కేఆర్ సురేశ్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీల స్థానాలు ఖాళీ
- మార్చి 16న ఎన్నికల నిర్వహణకు ఇసి రంగం సిద్ధం

**న్యూఢిల్లీ, నినాదం:**

దేశవ్యాప్తంగా 37 రాజ్యసభస్థానాలు ఖాళీ కాబో తున్నాయి. ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం పది రాష్ట్రా సుమారు 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబో తున్నాయి. ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16వ తేదీన ఎన్నికలు నిర్వ హించనున్నది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలను విడుదల చేసింది.

## తాగుబోతు భర్తను
## హత్య చేసిన భార్య
### చున్నీతో ఉరి బిగించి హత్య

**హైదరాబాద్, నినాదం:**

హైదరాబాద్ పాతబస్తీలో దారుణం జరిగింది. కట్టుకున్న భర్తను భార్య దారుణంగా హత్య చేసింది . పాతబస్తీ భవానీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుడు మహమ్మద్ ఇషాక్‌గా పోలీసులు గుర్తించారు.




2

## గొంతునులిమి
## భార్య హత్య
### ఇస్రో మాజీ ఉద్యోగి అరెస్ట్

## వనస్థలిపురంలో దారుణం
### విడాకులు తీసుకున్న భార్యను హత్య చేసిన భర్త

2

## పురపాలక ఎన్నికల్లో
## 61-శాతం బీసీలు గెలుపు
### తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్

**హైదరాబాద్, నినాదం:**

రాష్ట్రంలో జరిగిన పురపాలక ఎన్నికల్లో బీసీలు మొత్తంగా 61శాతంనకు పైగా గెలవటం పట్ల బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, హర్షం వ్యక్తం చేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో కోర్టులకు
## బాంబు బెదిరింపులు

- రంగంలోకి దిగిన బాంబ్ స్క్వాడ్ బృందాలు

**హైదరాబాద్/అమరావతి, నినాదం:**

తెలుగు రాష్ట్రాల్లోని పలు కోర్టులకు బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి, కరీంనగర్, రాజమహేంద్రవరం, అనంతపురం కోర్టులకు ఈ బెదిరింపులు వచ్చాయి. దాంతో ఆయా కోర్టుల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు తనిఖీలు చేపట్టారు.

2

## అర్హులందరికీ అక్రిడేషన్లు
### ఆన్‌లైన్ ద్వారా నమోదు ప్రక్రియ ప్రారంభం
### స్పెషల్ కమిషనర్ ప్రియాంక వెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి18(నినాదం):**

రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ జి ఓ ఎం ఎస్ నెం. 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు.

# ధరణి దోపిడీపై ఉక్కుపాదం

- తీగలాగితే డొంక కదిలినట్లుగా ధరణి వ్యవహారం
- అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు
- కోడ్ ఆడిట్‌కు ఆదేశాలు
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,ఫిబ్రవరి18(నినాదం):**

తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై





# మావోల కోసమేనా..?

- సరిహద్దుల్లో హై అలర్ట్
- పోలీసుల విస్తృత తనిఖీలు
- భయాందోళనల్లో అటవీ గ్రామాలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

*నిన్నా మొన్నటి వరకు ప్రశాంతంగా ఉన్న అటవీ గ్రామాల్లో ఒక్కసారిగా అలకిడి మొదలైంది. బారీ పోలీసుల మోహరింపు, గాలింపు చర్యలతో భయాందోళనలకు గురవుతున్నారు. తెలంగాణ, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దు జిల్లాల్లో పోలీసులు హై అలెర్ట్ అయినట్లు తెలుస్తోంది.*

సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేకంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేసిన క్రమంలో మావోయిస్టులు ఈ ప్రాంతంలో సంచరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో మూడు రోజులుగా తూర్పు అటవీ ప్రాంతంలో పోలీసు బలగాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టడంతో ప్రజల్లో భయం నెలకొంది.

### చెక్ పోస్టుల ఏర్పాటు..

ములుగు, భూపాలపల్లి జిల్లాల్లోని సరిహద్దు ప్రాంతాల్లో డిస్ట్రిక్ట్ గార్డ్, స్పెషల్ పార్టీ పోలీసులు అప్రమత్తం అయ్యారు. నాలుగు రోజులుగా ఆయా ప్రాంతాల మీదుగా వచ్చి వెల్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ▸▸తరువాయి2లో..

## సీఐ బదిలీ వరకు ఉద్యమిస్తాం



- ఏడోరోజుదాటిన విధుల బహిష్కరణ
- కోర్టు ఎదుట న్యాయవాదుల నిరసన
- ఇంద్రసేనారెడ్డి పై సిపీకి ఫిర్యాదు




**గోదావరిఖని, ఫిబ్రవరి 18 (నినాదం):**

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి వ్యవహార శైలిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ న్యాయవాదులు ఆందోళన ఉధృతం చేసారు. ఆయనను తక్షణమే బదిలీ చేసి క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు విధులను బహిష్కరించారు.సమస్య పరిష్కారం అయ్యే వరకు ఉద్యమం కొన సాగుతుందని స్పష్టం చేశారు. ఈ నెల 10న న్యాయవాది తిలక్‌పై సీఐ గన్‌మన్ దాడి చేసిన ఘటనతో వివాదం ప్రారంభమైంది. ఘటనపై వివరణ కోరిన న్యాయవాదులతో సీఐ దురుసుగా ప్రవర్తించి, అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు న్యాయవాదులు ఆరోపిస్తున్నారు. దీనిని ఖండిస్తూ 11 నుంచి కోర్టు బహిష్కరణ చేపట్టగా, బుధవారం నాటికి అది ఏడో రోజుకు చేరింది. కోర్టు ఎదుట న్యాయవాదులు నిరసన చేపట్టి, సీఐపై చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. కాగా ఇటీవల న్యాయవాది తిలక్‌పై మార్గమధ్యంలో దాడి చేసి నగదు, మొబైల్ ఫోన్ లాక్కున్నట్లు వచ్చిన ఆరోపణలు పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేశాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు సంఘీభావం తెలపాలని గోదావరిఖని న్యాయవాద సంఘం పిలుపునిచ్చింది.తమ భద్రతను పరిరక్షించాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేస్తున్నారు. పరిస్థితిని సద్దుమణిగించే దిశగా ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక వర్గాలు కోరుతున్నాయి.

## గ్రీన్ ఎనర్జీతోనే
# విప్లవం

## నెట్ జీరో స్టేట్‌గా తెలంగాణ

- అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన
- పట్టణాభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం
- ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి

2

**ముంబయి,ఫిబ్రవరి18(నినాదం):**

గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.




## దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో
## ఏసీబీ ఆకస్మిక దాడులు

- పలు విభాగాల రికార్డులు కంప్యూటర్లు స్వాధీనం
- సిబ్బంది హాజరు పరిశీలన
- రాత్రి వరకు కొనసాగిన తనిఖీలు
- అక్రమ నిర్మాణాలపై అధికారులు విఫలమైనట్లు నిర్ధారణ

5

**కుత్బుల్లాపూర్, (నినాదం):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక దాడులు చేసి తనిఖీలు చేపట్టారు. బుధవారం ఏసీబీ డిఎస్పి గంగసాని శ్రీధర్ ఆధ్వర్యంలో దాడులు చేశారు.




## అర్హులందరికీ
## ఇందిరమ్మ ఇళ్లు

- నగరంలో అర్హుల జాబితా తయారీ
- అసంపూర్తి 2 బిహెచ్‌కె ఇళ్ల పూర్తి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం

**హైదరాబాద్, నినాదం:**

హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, ▸▸ 2లో..

## విద్య, ఆరోగ్యానికి
## అత్యధిక ప్రాధాన్యం

- రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం
- యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు
- సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల నిరంతర పరిశీలన
- లక్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం
- సాంస తిక కార్యక్రమాలు నిరంతరం జరగాలి
- దేశంలో నే మోడల్ గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2






## 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్య సాధనలో లైఫ్ సైన్సెస్

- దేశ జీడీపీలో మన వాటాను 10 శాతానికి పెంచేందుకే
- తెలంగాణ రైజింగ్ 2047'కు శ్రీకారం
- బయో ఏషియా 2026 ముగింపు వేడుకలో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ పవర్‌హౌస్‌గా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కేవలం రెండేళ్లలోనే రూ. 73,360 కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, లక్ష ఉద్యోగాలను సృష్టించామని వివరించారు. ▸▸తరువాయి2లో..

# పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

## ఈ నెల 25 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు.. మార్చి 14 నుంచి పదవ తరగతి పరీక్షలు

## లీకేజీలు, అక్రమాలకు తావు కల్పిస్తే కఠిన చర్యలు.. సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 18 (నినాదం) :** పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 14 నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు ప్రతీరోజు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 24,542 మంది విద్యార్థినీ విద్యార్థులు ఎస్సెస్సి పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. వీరిలో 24.399 మంది రెగ్యులర్ విద్యార్థులు ఉండగా 143 మంది ప్రైవేట్ అభ్యర్థులు ఉన్నారని వివరించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరీక్షల నిర్వహణ కోసం 144 ఎగ్జామినేషన్ సెంటర్స్ ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిధంగా ఈ నెల (ఫిబ్రవరి) 25 నుండి మార్చి 18వ తేదీ వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు, ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 19.299 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 17.664 మంది కలుపుకుని మొత్తం 36.963 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరు కానున్నారని వివరించారు. విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 58 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్ష ప్రారంభం అయ్యే నిర్ణీత సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తీసుకెళ్లాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తు ఉండేలా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లను ఎగ్జామ్ సెంటర్లలో నియమించాలని, ప్రథమ చికిత్స సదుపాయం అందుబాటులో ఉండాలని, పరీక్షలు కొనసాగే సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు లోనవకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ప్రశ్న పత్రాలు, ఆన్సర్ షీట్లను తగిన భద్రత మధ్య తరలించాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను అనుమతించకూడదని ఆదేశించారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తరువాతనే లోనికి అనుమతించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశం అయినందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ఎంతో అప్రమత్తంగా ఉంటూ, పదవ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలు సజావుగా జరిగేలా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు ఎంతో బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని, విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పరీక్షల నిర్వహణలో ఏ దశలోనూ పొరపాట్లకు అవకాశం కల్పించవద్దని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, అవకతవకలకు తావు కల్పించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఏసీపీ మస్తాన్ అలీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆహార నాణ్యతపై రాజీ లేదు

- రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు పరిశుభ్రత పాటించాలి
- ప్రమాణాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ పూదరి శ్యామ్ కుమార్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 18 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పట్టణాలు, గ్రామాల్లో నిర్వహిస్తున్న రెస్టారెంట్లు, హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ప్రజలకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని, అలాగే తోపుడు బండ్లపై టిఫిన్ సెంటర్లు నడిపే వారు కూడా తగిన పరిశుభ్రత, ఆహార భద్రతా నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ పూదరి శ్యామ్ కుమార్ స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో ఆహార విషబాధలు, గడువు ముగిసిన సరుకుల వినియోగం, అపరిశుభ్ర వంటశాలలు, పాత నూనెల వినియోగం వంటి ఘటనలు వెలుగులోకి వస్తుండటంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు తమ కష్టార్జిత ధనంతో కొనుగోలు చేసే ఆహారం సురక్షితంగా, పరిశుభ్రంగా ఉండటం వారి హక్కు అని పేర్కొన్న ఆయన, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (FSSAI) మార్గదర్శకాలను ప్రతి హోటల్ యాజమాన్యం కచ్చితంగా పాటించాలని అన్నారు. వంటగదుల్లో పరిశుభ్రత, శుభ్రమైన తాగునీటి వినియోగం, ముడి సరుకుల నిల్వ విధానం, సిబ్బంది ఆరోగ్య పరీక్షలు, వంట పాత్రల శుభ్రత వంటి అంశాల్లో నిర్లక్ష్యం అస్సలు సహించబోమన్నారు. మెనూ కార్డుల్లో ధరలు స్పష్టంగా ప్రదర్శించడం, బిల్లులు ఇవ్వడం, పన్నుల వివరాలు పారదర్శకంగా చూపించడం కూడా వినియోగదారుల హక్కులలో భాగమేనని పేర్కొన్నారు. అదేవిధంగా రోడ్ల పక్కన తోపుడుబండ్లపై టిఫిన్ సెంటర్లు నిర్వహించే వారు కూడా సమాన బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఆహారాన్ని కప్పి ఉంచకపోవడం, దుమ్ము, కాలుష్యానికి గురయ్యే ప్రదేశాల్లో వంట చేయడం, పాత నూనెలను పదేపదే వినియోగించడం, చేతులు శుభ్రంగా కడగకపోవడం వంటి చర్యలు ప్రజల ఆరోగ్యానికి హానికరమని హెచ్చరించారు. శుభ్రమైన నీటి వినియోగం, డస్ట్‌బిన్‌ల ఏర్పాటు, సిబ్బంది గ్లవ్స్, క్యాప్‌లు ధరించడం వంటి ప్రాథమిక పరిశుభ్రతా చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. జిల్లా ఆహార భద్రతాధికారులు, స్థానిక సంస్థలు తరచూ తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వినియోగదారులు కూడా అప్రమత్తంగా ఉండి నాణ్యత లేని ఆహారం అందించిన సందర్భాల్లో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం సమాజానికి అమూల్యమైన సంపద అని, లాభాపేక్ష కంటే మానవ ప్రాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పూదరి శ్యామ్ కుమార్ స్పష్టం చేశారు. ఆహార భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఆయన తేల్చి చెప్పారు.

# శివాలయం హుండీ ఆదాయం రూ.13.74 లక్షలు..!

## గత ఏడాదితో పోలిస్తే రూ.1.44 లక్షలు అధిక వసూళ్లు..!



**పాలేరు ఫిబ్రవరి 18 ( నినాదం )** కాకతీయ,కూసుమంచి మండల కేంద్రంలోని పురాతన శివాలయం లో మహాశివరాత్రి సందర్భంగా వచ్చిన ఆదాయాన్ని బుధవారం ఆలయ అధికారులు లెక్కించారు. ఆలయ ఈఓ శ్రీకాంత్, చైర్మన్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో హుండీ, అర్చనలు, కళ్యాణ కట్నం, దుకాణాల బహిరంగ వేలం, షాపుల అద్దెలు, భక్తుల విరాళాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని అధికారుల సమక్షంలో లెక్కించారు.ఈ సందర్భంగా ఆలయానికి మొత్తం రూ.13 లక్షల 74 వేల 735 ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. గత ఏడాది మహాశివరాత్రి ఆదాయంతో పోలిస్తే ఈసారి రూ.1 లక్ష 44 వేల మేర అధికంగా వసూళ్లు నమోదైనట్లు తెలిపారు. ఈ నెల 20వ తేదీ ఉదయం 11 గంటలకు దేవస్థానంలో అధికారుల సమక్షంలో పూర్తి ఆదాయం, ఖర్చుల వివ రాలను వెల్లడిస్తామని ఆలయ అధికారులు తెలిపారు.

# భద్రాద్రి పవర్ ప్లాంట్ ముందు కన్నెర్ర చేసిన కాంట్రాక్టర్ కార్మికులు

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని మెరుపు సమ్మె






**మణుగూరు ఫిబ్రవరి 18 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పరిధిలో చిక్కుడు గుంట గ్రామం వద్ద ఉన్న భద్రాద్రి పవర్ ప్లాంట్ లో ఉద్యోగులు కన్నెర్ర చేస్తూ బుధవారం మెరుపు సమ్మెకు దిగారు. కార్మిక సంఘమైన సీఐటీయూ ఆధ్వర్యంలో మండలాధిమంది కార్మికులు మెరుపు సమ్మెలోకి దిగి ప్రధాన గేటు వద్ద ఆందోళనకు దిగారు. సిఐటియు నాయకులు సాంబశివరావు మాట్లాడుతూ గడిచిన ఆరు నెలల నుంచి కాంట్రాక్టర్ కార్మికులకు జీతాలు చెల్లించడం లేదని, ఇది చట్ట విరుద్ధంగా యాజమాన్యం కాంట్రాక్టర్ కార్మికుల శ్రమ దోపిడీ చేస్తుందని ఆయన ఆరోపించారు. అసలే కాంట్రాక్టర్ కార్మికులు దానికి తోడు జీతాలు లేవు రెక్కాడితేనే డొక్కాడే కష్టజీవులకు చేసిన శ్రమకు ప్రతిఫలం రాకపోవడం భద్రాద్రి పవర్ ప్లాంట్ యాజమాన్యానికి కనువిప్పు కలగడం లేదని ఆయన అన్నారు. పవర్ ప్లాంట్ లో 24 గంటలు భార్య పిల్లల్ని వదిలివేసి కాయ కష్టం చేసే కాంట్రాక్టర్ కార్మికుల పట్ల పవర్ ప్లాంట్ యాజమాన్యం తీసుకుంటున్న నిర్ణయం చాలా దుర్మార్గం అని ఆయన ఆరోపించారు. కార్మికులు కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తుంగలోకి తొక్కి శ్రమని దోపిడీ చేస్తూ కార్మికులను అణగదొక్కుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం కాయ కష్టం చేసే కాంట్రాక్టు కార్మికుల కుఆరు నెలలుగా జీతాలు ఇవ్వకుండా జాప్యం చేయటం ఇది ఎక్కడ న్యాయమని అని ఆరోపించారు. కొన్ని కార్మిక కుటుంబాలు పస్తులు పడుకుని తిని తినక పవర్ ప్లాంట్ లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల పట్ల యాజమాన్యం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ కార్మికులకు జరిగిన అన్యాయంపై పవర్ ప్లాంట్ సీఈ బిచ్చన్న వచ్చి సరైన హామీ ఇచ్చేంతవరకు నిరవధికంగా మెరుపు సమ్మె చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్మికులకు జరగవలసిన కనీసం న్యాయంచట్టం ధర్మం అనేది యాజమాన్యం తుంగలోకి తొక్కి కార్మికులను అనిచి వేస్తుందని ఆయన ఆరోపించారు. మరి కొంతకాలం ఇదే పరిస్థితి కొనసాగితే పవర్ ప్లాంట్ గేట్ ముందే కార్మిక కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకోవడానికి కూడా వెనకాడబోరని ఆయన యాజమాన్యానికి సవాల్ విసిరారు. ఇప్పటికైనా పవర్ ప్లాంట్ యాజమాన్యం దిగొచ్చి కార్మికులకు సరైన హామీ ఇచ్చి వారి జీతాలను చెల్లించేంతవరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని ఆయన హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కార్మికులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

# కార్పొరేటర్లకు ఘన సన్మానం







**కొత్తగూడెం, ఫిబ్రవరి18(నినాదం)** ఇటీవల జరిగిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించి కార్పొరేటర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన జయంతి మసుద్ (54వ డివిజన్), మహమ్మద్ షాహిర్ (57వ డివిజన్), మహమ్మద్ దావూద్ (58వ డివిజన్)లను అహలే సున్నత్వల్ జమాత్ (ఏ.యస్.జే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా కమిటీ అధ్యక్షుడు షేక్ కరీం ఖాద్రీ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన కార్పొరేటర్లకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంతో గెలుపొందిన కార్పొరేటర్లు తమ డివిజన్ల అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని ఆకాంక్షించారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పౌర సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం అప్రమత్తంగా ఉండి, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్ మొహినుద్దీన్, షేక్ యాకూబ్ ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హుస్సేన్ ఖాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ షమీ, షఫీ, మహబూబ్ ఖాద్రీ, సయ్యద్ అన్సార్, పట్టణ ఉపాధ్యక్షుడు ఈషా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు





**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 18( నినాదం)** జోగులాంబ గద్వాల జిల్లాలోబుధవారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన జిల్లాకు చెందిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. హైదరాబాద్ లోని దోమలగూడ ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఈనెల 17న సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాకు చెందిన విష్ణు లాంగ్ జంప్‌లో మొదటి స్థానం, షాట్‌పుట్‌లో రెండో స్థానం సాధించి విశేష ప్రతిభ చూపించారు. నిఖిత క్యారమ్స్‌లో, షాట్‌పుట్‌లో రెండో స్థానం సాధించింది. వినయ్ కుమార్, విజయేంద్ర రన్నింగ్ విభాగంలో రెండో స్థానం సాధించి జిల్లాకు పేరు తెచ్చారు. విద్యార్థులు తమ శారీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, ఇటువంటి రాష్ట్రస్థాయి పోటీలు వారికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ప్రతిభ కనబరచాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి విజయ లక్ష్మి , సెక్టోరియల్ అధికారులు కర్రెప్ప, మైఖేల్, శ్రీనివాసులు, శిక్షకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 18 (నినాదం)** ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి ఉత్సవాలను నగరంలో గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు జయంతి ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలను వివిధ సంఘాలు, ఆర్య మరాఠా యువత, హిందూ బంధు మిత్రుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవ నిర్వాహకులు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. అలాగే కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొని ఆశీర్వదించాలని వారు కోరారు. గురువారం మధ్యాహ్నం 1 గంటకు కుమార్ గల్లీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి, సాయంత్రం 4 గంటలకు విఠలేశ్వర్ ఆలయం నుండి శివాజీ చౌక్ వరకు శోభాయాత్ర, సాయంత్రం 4.30 గంటలకు కుమార్ గల్లీ దుర్గా మాత ఆలయం నుండి భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ స్వరాజ్య స్థాపనకు, ధర్మరక్షణకు, ప్రజాహిత పాలనకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడానికి నగర ప్రజలు, యువత, మహిళలు, హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

## జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు





**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 18( నినాదం)** జోగులాంబ గద్వాల్ జిల్లాలోని ధరూర్ మండలంలో అలంపూర్ కు చెందిన మహాత్మా జ్యోతి పూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ (వుమెన్స్) డిగ్రీ కాలేజ్ లో బుధవారం నిర్వహించిన 2వ వార్షికోత్సవ వేడుకలకు జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఎస్పీ డి శ్రీనివాసరావు కు ఘన స్వాగతం పలికారు. ఈవార్షికోత్సవ సభను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. "భారతదేశం అభివృద్ధి చెందాలంటే ముందుగా మనం మనల్ని అభివృద్ధి చేసుకోవాలి. నేటి విద్యార్థులే రేపటి భారతదేశ భావి పౌరులు" అని ఆయన తెలిపారు. విద్యార్థినిలు ప్రస్తుత పరిణామాలపై అవగాహన పెంపొందించుకోవాలని, కరెంట్ అఫైర్స్‌పై పట్టు సాధించాలని సూచించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి అవసరమైన పత్రికలు, పుస్తకాలు అందుబాటులో ఉంచేలా స్థానిక ఎస్.ఐ ద్వారా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "లక్ష్యం స్పష్టంగా ఉండాలి, క్రమశిక్షణతో కృషి చేయాలి, అప్పుడు విజయం తప్పకుండా మీ ముందుకు వస్తుంది" అని విద్యార్థినిలకు ప్రేరణనిచ్చారు. ఉన్నత విద్యను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా సైబర్ సెక్యూరిటీ విభాగం, షీ టీమ్స్, భరోసా కేంద్రం, కళాబృందం ప్రతినిధులు విద్యార్థినిలకు సైబర్ భద్రత, మహిళా రక్షణ, చట్టపరమైన హక్కులపై సంక్షిప్త అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మరియు ప్రత్యేక అధికారి బి. ఉసేనప్ప సహాయ ప్రిన్సిపల్ ఏ.టి.పి. కే. పుష్పాంజలి , ధరూర్ ఎస్సై నందికర్, షీ టీమ్ ఎస్సై వెంకటస్వామి, భరోసా ఎస్సై తారక, సైబర్ క్రైమ్ సిబ్బంది, కళాబృందం, షీ టీం సిబ్బంది, ధరూర్ సర్పంచ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# న్యాయవాదుల ధర్నాకు టీడీపీ నాయకులు సంఘీభావం

## టీడీపీ ఇంచార్జ్ కట్రం స్వామి దొర

**దమ్మపేట, ఫిబ్రవరి 18(నినాదం):** హైదరాబాద్ లోని న్యాయవాది ఖాదీర్ హత్యను ఖండిస్తూ మూడు రోజులుగా మండల కేంద్రంలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిర్వహించిన ధర్నాలో అశ్వరావుపేట టీడీపీ ఇంచార్జ్ కట్రం స్వామిదొర బుధవారం పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేకంగా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలన్నారు. న్యాయవాదులు సమాజంలో న్యాయం కోసం పోరాడే శక్తులని, వారి భద్రత రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు. ఖాధీర్, హత్య ఘటన బాధాకరమని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవాదుల రక్షణకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పథకాలకు మధ్యవర్తులను ఆశ్రయించొద్దు



## ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**దమ్మపేట, ఫిబ్రవరి 18(నినాదం):** మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన చెక్కులను మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ చేతుల మీదుగా బుధవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాల అమ్మాయిల పెళ్లిళ్ళకు ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ఎంతో ఉపయోగమని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబం ప్రభుత్వ పథకాల ప్రయోజనాన్ని పొందాలని ఎవరూ మధ్యవర్తుల మాటలు వినకుండా నేరుగా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. దమ్మపేట మండలంలో ప్రతి గ్రామానికి అభివృద్ధి సంక్షేమం చేరేలా తాను కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వాసం రాణి, శ్రీను, తహసీల్దార్ రామ్ నరేష్, రావు గంగాధర్ ఆర్ఐ సోయం బిక్షమయ్య, వంకా వీరస్వామి, జూనియర్ అసిస్టెంట్ ఎస్డి అలీ, జలీల్ పాషా, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ విద్యుత్ పంపిణీ కంపెనీ ఆఫ్ టి.జి. లిమిటెడ్
ఆపరేషన్ డివిజన్, చౌటుప్పల్

టెండర్ నోటీసు 04/2025-26 మరియు షార్ట్ టెండర్ నోటీసు నెం. 05/2025-26 లో స్పెసిఫికేషన్ నంబర్ 22/2025-26 యొక్క విస్తరణ

యాదాద్రి భువనగిరి సర్కిల్ పరిధిలోని చౌటుప్పల్ డివిజన్‌లో చేపట్టనున్న వివిధ విద్యుత్ పనుల నిమిత్తం అర్హులైన వెండర్ల నుండి సీల్డ్ టెండర్లు కోరడమైనది. వివరణాత్మక సమాచారం కోసం దయచేసి www.tgsouthernpower.com సందర్శించండి. సంప్రదింపు ఫోన్ నెం. 8712472013.

సం/- ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్, ఆపరేషన్ డివిజన్, చౌటుప్పల్

DIPR R.O. No.: 15502-PP/CL/ADVT/1/2025-26, Dt: 18-02-2026

# అన్నం లేదా చపాతీ.. రాత్రి ఏం తింటే మంచిది..!

**రాత్రి భోజనంలో అన్నం లేదా రోటీలలో ఏది తినాలనేది ప్రజలలో తరచుగా చర్చకు దారితీసే విషయం. కొన్ని ప్రాంతాల్లో రాత్రి అన్నం తింటే, మరికొన్ని చోట్ల రోటీని ఇష్టపడతారు. అయితే, మీ డిన్నర్ ప్లేట్‌లో ఏది ఉండాలి అనేది అనేక విషయాలపై ఆధారపడి ఉంటుందని, ముఖ్యంగా మీరు తినే బియ్యం లేదా రోటీ రకాన్ని బట్టి మారుతుందని నిపుణులు చెబుతున్నారు. అన్నం, రోటీ రెండింటిలోనూ కార్బోహైడ్రేట్లు ఉంటాయి. కొంతమంది రోటీలో తక్కువ కార్బోహైడ్రేట్లు ఉంటాయని భావిస్తారు, కాబట్టి ఆరోగ్యకరమైన ఎంపికగా చూస్తారు. ముంబైకి చెందిన డైటీషియన్ నజ్నిన్ హుస్సేన్ ఈ అంశంపై స్పందిస్తూ, ఫైబర్ అధికంగా ఉన్న రోటీని తింటే మంచిదని, కానీ పూర్తిగా శుద్ధి చేసిన పిండితో చేసిన రోటీ రక్తంలో చక్కెర స్థాయిని అన్నం వలెనే వేగంగా పెంచుతుందని వివరించారు.**



ఎక్కువగా పాలిష్ చేసిన బియ్యం కంటే పాలిష్ చేయని సన్న బియ్యం ఆరోగ్యానికి మంచిదని ఆమె పేర్కొన్నారు. ఫైబర్ ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని, బ్రౌన్ రైస్ లేదా పాలిష్ చేయని బియ్యం తినమని వైద్యులు, డైటీషియన్లు తరచుగా సిఫార్సు చేస్తారు.

అన్నంతో పాటు పప్పు, పెరుగు లేదా కూరగాయలను తినాలని కూడా సూచిస్తారు. బియ్యం గంజి లేదా పులావ్ కూడా ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. మన ఆహార అలవాట్లలో చేసే పొరపాటు ఏమిటంటే, ఎక్కువగా రోటీలు తిని, తక్కువ కూరగాయలు తీసుకోవడం. అన్నంతో పాటు కాయగూరలు ఎక్కువగా తింటే, దాని గ్లైసెమిక్ ఇండెక్స్ మెరుగుపడుతుంది. అంటే దాని నుంచి ఉత్పత్తి అయ్యే చక్కెర శరీరంలో నెమ్మదిగా కరిగిపోతుంది. ఈ విధంగా, ఇది రోటీ కంటే మెరుగ్గా మారుతుందని ఢిల్లీలోని గంగారామ్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ ఎం. వలీ చెప్పారు. పిండితో మాత్రమే రోటీని చేస్తుంటే, దానికి ఆకుకూరలు లేదా కూరగాయలను కలపడం ద్వారా దాని పోషక విలువలను మెరుగుపరచవచ్చని ఆయన వివరించారు.

ఎక్కువ శారీరక శ్రమ చేసేవారికి అన్నం మంచిది. అయితే, అతిగా తినడం మానుకోవాలనుకుంటే లేదా తరచుగా తినకూడదనుకుంటే, ఎక్కువ ఫైబర్ ఉండే రోటీ మంచి ఎంపిక. ఇది ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. ప్రోటీన్ అధికంగా ఉండే రోటీ తీసుకోవడం ప్రయోజనకరమని ఎయిమ్స్ ఢిల్లీకి చెందిన డైటీషియన్ మాలా మన్‌రాల్ పేర్కొన్నారు. మాంసాహారులకు రోటీతో అనేక ఎంపికలు ఉన్నప్పటికీ, శాకాహారులకు కూరగాయలు లేదా పప్పుతో రోటీని తీసుకోవచ్చు. మనం ఏం తినాలనేది చేసే పని, జీవనశైలిపై ఆధారపడి ఉంటుందని మన్‌రాల్ వివరించారు. కూర్చొని ఉద్యోగం చేసేవారికి తక్కువ కేలరీలు అవసరం, కాబట్టి వారికి రోటీని సలహా ఇస్తున్నారు. ఎందుకంటే వారు ఎక్కువ అన్నం తింటే ఊబకాయం వచ్చే ప్రమాదం ఉంది. ఒక వ్యక్తి అన్నం తినాలా లేదా రోటీ తినాలా అనేది చాలావరకు వారి ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుంది. డయాబెటిస్ రోగులకు సాధారణంగా అన్నం తినకుండా పీచుపదార్థం అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచిస్తారు. రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన అన్నం ఫైబర్ పరంగా మంచిదని పరిగణిస్తారు. అన్నం ఫ్రిజ్‌లో ఉంచినప్పుడు అందులోని పిండి పదార్థం ఫైబర్‌గా మారి, రక్తంలో చక్కెర స్థాయి అమాంతంగా పెరగకుండా సహాయపడుతుంది అని డైటీషియన్ తెలిపారు.

మన ప్రాంతీయ ఆహార అలవాట్లు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. చిన్నప్పటి నుండి మనం తిన్నదే తేలికగా జీర్ణమవుతుందని, హాయిగా ఉంటుందని నమ్ముతారు. ఒక నిర్దిష్ట ప్రాంతంలో ఉత్పత్తి అయ్యేదే ఆ ప్రాంత ప్రజల ప్రధాన ఆహారంగా మారుతుంది. ఉదాహరణకు, కశ్మీర్ ప్రజలకు వరి ప్రధాన ఆహారం కాబట్టి, వారికి అన్నం కంటే రోటీ మంచిదని చెప్పలేం. భారతదేశంలో చాలామంది అన్నం తింటారు. దక్షిణ భారతదేశంలో డయాబెటిస్ రోగులు కూడా అన్నం తింటారు, అయితే అది జీర్ణించుకోవడానికి క్లోమంపై ఎక్కువ ఒత్తిడి పడకుండా ఉండాలని దానికి అనేక పదార్థాలు జోడించి వండుతారు అని డాక్టర్ వివరించారు.

# దీని రుచికి ఫిదా అవ్వాల్సిందే..

**ఈ 5 సమస్యలు ఉన్నవారు తింటే మాత్రం ప్రాణాలకే ప్రమాదం!**

రుచిలో రారాజుగా పేరుగాంచిన 'సుర్మాయ్' (కింగ్ ఫిష్ లేదా వంజరం) చేపలు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో, కొన్ని పరిస్థితుల్లో అంతకంటే ఎక్కువ కీడు చేస్తాయి.ముఖ్యంగా గర్భిణీలు, కిడ్నీ బాధితులు ఈ చేపను తింటే ఎదురయ్యే భయంకరమైన పరిణామాల గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.



చేపల్లో కింగ్.. కొందరికి మాత్రం ఇవి సైలెంట్ పాయిజన్!



**చిన్నారులు, తల్లులకు హెచ్చరిక!**

పాలిచ్చే తల్లులు సుర్మాయ్ చేపలను తీసుకునే ముందు నిపుణుల సలహా తీసుకోవడం తప్పనిసరి. ఎందుకంటే ఇందులోని కొన్ని పదార్థాలు పాలు తాగే శిశువు ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. అలాగే, తక్కువ బరువు ఉన్న పిల్లలకు ఈ చేపలను పెట్టడం వల్ల, అందులోని భారీ లోహాలు (న్ముఖుజఎ వీమ్ఖుశ్రీం) వారి శరీరానికి హాని కలిగిస్తాయి.

**కీళ్ల నొప్పులు 'గౌట్' ప్రమాదం**

సుర్మాయ్‌లో ప్యూరిన్లు మరియు ప్రోటీన్లు చాలా ఎక్కువగా ఉంటాయి. వీటిని అతిగా తీసుకుంటే శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు అమాంతం పెరిగిపోతాయి. దీనివల్ల కీళ్ల నొప్పులు (+శీబ్) ఉన్నవారికి సమస్యలు మరింత జటిలమవుతాయి. నడవలేని స్థితికి కూడా దారితీసే ప్రమాదం ఉంది.

**కిడ్నీలపై తీవ్ర ఒత్తిడి!**



ఇందులోని అధిక ప్రోటీన్ కంటెంట్‌ను జీర్ణం చేసుకోవడం మూత్రపిండాలకు పెద్ద సవాలుగా మారుతుంది. ఇప్పటికే కిడ్నీ సంబంధిత సమస్యలు లేదా డయాలసిస్ స్టేజ్‌లో ఉన్నవారు సుర్మాయ్ తింటే, అది కిడ్నీ ఫెయిల్యూర్ ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**అలెర్జీ ఉంటే డేంజర్ జోన్‌లో ఉన్నట్టే!**

సముద్రపు ఆహారం పడని వారు సుర్మాయ్‌కు దూరంగా ఉండటమే శ్రేయస్కరం. ఇది తిన్న వెంటనే ఒంటిపై దద్దుర్లు, విపరీతమైన దురద లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తవచ్చు.

**వేయించిన సుర్మాయ్ - గుండెకు చేటు!**

చాలామంది సుర్మాయిని డీప్ ఫ్రై చేసి తింటారు. ఇలా చేయడం వల్ల చేపలోని మంచి పోషకాలు పోయి, ఉప్పు మరియు చెడు కొలెస్ట్రాల్ పెరుగుతాయి. ఇది రక్తపోటు (బీపీ) పెరగడానికి గుండె జబ్బులకు ప్రధాన కారణం అవుతుంది. చేపలు తినడం ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, మీ శరీర స్థితిని బట్టి ఏ చేపను ఎంత మోతాదులో తినాలో తెలుసుకోవడం ముఖ్యం.

# అమ్మాయిల్లో కొందరే ఎందుకు తెల్లగా ఉంటారో తెలుసా?

## దాని వెనుక సీక్రెట్ ఇదే

అందమైన అమ్మాయిలు రోజూ ముఖాన్ని నాలుగు నుంచి ఐదు సార్లు శుభ్రం చేసుకుంటారు. ముఖ్యంగా, లేవగానే ముందు స్కిన్ మీద డస్ట్ ను తొలగించుకుంటారు. ఇక కెమికల్ క్రీమ్స్ అసలు ఉపయోగించరు.వాళ్లు రోజూ రోజ్ వాటర్, అలోవేరా లాంటి సహజ వస్తువులనే ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇంకా చెప్పాలంటే బయట ప్రొడక్ట్స్ టచ్ కూడా చేయరు.

బయట ఎండలోకి వెళ్ళేటప్పుడు ముఖాన్ని స్కార్ఫ్‌తో కవర్ చేసుకుంటారు. ఎందుకంటే, సన్ రేస్ వారి ముఖం మీద పడకూడదని ముందుగానే జాగ్రత్త పడతారు.

అలాగే, రోజుకు వాళ్ళు 4 లీటర్ల నీళ్లు తాగుతారు. మధ్యలో డ్రై ఫ్రూట్స్ ఎక్కువగా తింటారు. దీని వలన స్కిన్ గ్లో వస్తుంది. వారి అందం రోజు రోజుకి పెరుగుతుంది తప్ప అస్సలు తగ్గదు. మేకప్ అస్సలు వేయరు, దీని వలన వాళ్ళు నేచురల్ గానే అందంగా కనిపిస్తారు. వీరికి ఫ్రెండ్స్ కూడా చాలా తక్కువగా ఉంటారు. మైండ్ లో మెంటల్ టెన్షన్ పెట్టుకోరు.



# పెసరపప్పుతో పెసరకట్టు వండుకోవటమే శ్రేయస్కరం..



పెసరపప్పుతో ఉత్తపప్పు, పప్పు కూరలు, పచ్చడి, పెసరట్లు, పులుసు, సాంబారు, గారెలు, వడియాలు, వడలు, అప్ప డాలు, పూర్ణాలు, అప్పాలు, పాయసం, హల్వా ఇవన్నీ వండుకునే వాళ్లు. డైటింగ్ చేసేవాళ్లకి పెసరపప్పే అనుకూలంగా ఉంటుంది. ఇటీవలి పరిశోధనలు రక్తంలో చక్కెర స్థాయి తగ్గించటానికి పెసరపప్పు దోహదపడ్తోందని నిరూపించాయి. కట్టు అంటే చింతపండు వెయ్యని పప్పు చారు. పప్పు చారులో పెసరపప్పుతో పాటు దండిగా కూరగాయ ముక్కలు కలిపి అల్లం, మిరియాలు తక్కిన సుగంధ ద్రవ్యాలు కూడా చేర్చి, ఎక్కువ నీళ్లు పోసి సగానికి మరిగేదాకా ఉడికిస్తారు. అలా ఉడికించినందువలన కూర, పప్పుల్లోని సారం అంతా పప్పుచారులోకి దిగుతుంది. దీనిలో పులుపు కోసం దానిమ్మ గింజల గుజ్జు కలుపుకోవాలన్నాడు వాగ్భటుడు. ఇది గాయాలు, ఆపరేషన్లు, ఒళ్ళు కాలిన వారికి అందిస్తే త్వరగా కోలుకుంటారన్నాడు. రాత్రి పూట తేలికగా తినాలను కునేవారు కొద్దిగా అన్నం కలుపుకుని ఈ చాఢకీ పెసరకట్టు తింటే కడుపు నిండిపోతుంది. చపాతీ పుల్కాలు ఇందులో నంజుకోవచ్చు. ఈ పెసరకట్టుని మిక్సీ పట్టిస్తే చిక్కని సూపు అవుతుంది. 1-2 గ్లాసులు తాగితే కడుపు నిండుతుంది.

# ఉడికించిన శనగలను తీసుకుంటే చాలు.. !!

**కాలా చనా లేదా శనగలు. వీటిని విస్తృతంగా ఉపయోగిస్తారు. పండుగల సమయంలో, ముఖ్యంగా నవరాత్రులు, మహాశివరాత్రి వంటి సందర్భాలలో దీనిని ప్రసాదంగా సమర్పిస్తారు. ఇందులో అధిక ప్రోటీన్, పీచు పదార్థం పుష్కలంగా ఉంటాయి. దీన్ని కూరలు, సూప్, సలాడ్, చిరుతిళ్ల రూపంలో తరచుగా తింటారు. మొలకెత్తిన కాలా చనాని సలాడ్, శాకాహార ఆహారంలో ప్రోటీన్ కోసం ఉపయోగిస్తారు. దీని సూప్ చాలా ప్రత్యేకమైనది.**



నల్ల శనగల్లో మెగ్నీషియం, ఫోలేట్, పొటాషియం వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మెగ్నీషియం, పొటాషియం..శరీరంలో రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. గుండె సంబంధిత వ్యాధులతో ముడిపడి ఉన్న అమైనో ఆమ్లం అయిన హోమోసిస్టీన్ స్థాయి పెరగకుండా ఫోలేట్ నిరోధిస్తుంది. క్రమం తప్పకుండా హైపర్‌టెన్షన్, గుండె జబ్బుల వంటి గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

కాలా చనా ఇనుము, కాల్షియం, యాంటీఆక్సిడెంట్లు వంటి కీలకమైన పోషకాలతో నిండి ఉంటుంది. ఇనుము రక్తహీ నతను నివారించి, మహిళల్లో శక్తి స్థాయిలను కాపాడుతుంది. వంద గ్రాముల ఉడికించిన కాలా చనా లో సుమారు 2.9 మి.గ్రా. ఇను ము ఉంటుంది, ఇది మహిళల రోజువారీ అవసరాలలో 16% వరకు తీరుస్తుంది. కాల్షియం ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఫ్లేవనాయిడ్లు వంటి యాంటీఆక్సిడెంట్లు మంటను తగ్గించి, ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షణ కల్పిస్తాయి, తద్వారా మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. 100 గ్రాముల కాలా చనాలో 8-9 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇందులో పీచు పదార్థం (డైటరీ ఫైబర్) కూడా పుష్కలంగా ఉంది; 100 గ్రాములకు 7-8 గ్రాములు ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. ఇది 100 గ్రాములకు 2.9 మి.గ్రా. ఇనుమును అంది స్తుంది. అలాగే, 100 గ్రాములలో 48 మి.గ్రా. మెగ్నీషియం, 291 మి.గ్రా. పొటాషియం, 172 ఎం.సి.జి. ఫోలేట్ కూడా గణనీ యమైన మొత్తంలో ఉంటాయి. కాలా చనా తొక్క (పైపొర) పీచు పదార్థంతో సమృద్ధిగా ఉంటుంది. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుంది. తొక్కతో సహా కాలా చనాని తీసుకోవడం వల్ల క్రమబద్ధమైన ప్రేగు కదలికలను ప్రోత్సహించి, మలబద్ధకాన్ని నివారించడం ద్వారా జీర్ణక్రియ మెరుగుపడు తుంది. ఇది ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహిం చడానికి కూడా సహాయపడు తుంది, తద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. కాలా చనా తొక్కలో ఉండే యాంటీఆక్సిడెంట్ గుణాలు శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి, మంట నుండి రక్షిస్తాయి. ఈ యాంటీఆక్సి డెంట్లు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మీ రోజువారీ ఆహారంలో కాలా చనాని దాని తొక్కతో చేర్చుకోవడం వలన మొత్తం పోషక విలువ పెరుగుతుంది, శ్రేయస్సుకు దోహదపడుతుంది.

# నాటుకోడిలో సూపర్ పవర్..

**కండరాలను బలంగా ఉంచుతాయి :** నాటుకోడిలో ఉండే ప్రోటీన్స్ మగవారి కండరాలను బలంగా చేస్తాయి. అంతేకాదు, జిమ్ కీ వెళ్లే వాళ్ళకు ఇది సూపర్ ఫుడ్ అని చెప్పాలి.
**ఇమ్యూనిటీ పవర్ :** నాటుకోడిలో ఉండే పోషకాలు ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతాయి. మన శరీరంలో ఉన్న ఇతర ఇన్ఫెక్షన్ల సమస్యలతో పోరాడేందుకు ఇవి కీలక పాత్ర పోషిస్తుంది.
**గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది:** నాటుకోడిలో కొవ్వు తక్కువగా ఉంటుంది. దీని వలన మగవారిలో కొలెస్ట్రాల్ లెవెల్స్ పెరగకుండా ఉంటాయి. దీని వల్ల గుండె పనితీరు మెరుగుపడుతుంది.
**ఒత్తిడి, అలసటను తగ్గిస్తుంది:** ఒత్తిడితో బాధపడే వారికీ నాటుకోడి మంచి ఫుడ్. దీనిని వారంలో రెండుసార్లు తింటే అలసట సమస్యలు తగ్గుతాయి. రక్తహీనత సమస్యలు: మగవారిలో కొందరికి రక్తం తక్కువగా ఉంటుంది. వీళ్ళు చిన్న చిన్న పనులకే అలిసిపోతారు. అలాంటి వారు నాటుకోడిని తింటే బ్లడ్ లో హీమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. ఎందుకంటే, దీనిలో ఐరన్ అధికంగా ఉంటుంది.

# నెలకు రూ.1000 కడితే చాలు రూ.1 కోటి

## మీరు అప్పులు తీర్చాల్సిన అవసరమే లేదు!

**ఈ రోజుల్లో చాలా మంది అప్పుల్లో కూరుకుపోతున్నారు. కారణం పెరుగుతున్న ఖర్చులు. చాలా మందికి నెలవారీ జీతం కూడా సరిపోవడం లేదు. పైగా అప్పులు పెరిగిపోతున్నాయి.**



ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నో కుటుంబాలు సతమతమవుతున్నాయి. అప్పుల భారం ఉన్నప్పుడు ఊహించని సంఘటనలు జరిగితే కుటుంబ పరిస్థితి ఏమవుతుందోనన్న ఆందోళన సహజం. మీ కుటుంబం అప్పుల ఊబిలో చిక్కుకోకుండా, ఆర్థికంగా స్థిరంగా ఉండాలంటే టర్మ్ ఇన్సూరెన్స్ ఒక సరైన మార్గమని నిపుణులు పదేపదే చెబుతుంటారు. టర్మ్ ఇన్సూరెన్స్‌ను తీసుకున్నట్లయితే భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడనుంది. నెలకు సుమారు రూ.1000 చెల్లించడం ద్వారా మీరు మీ అప్పులను తీర్చాల్సిన అవసరం లేకుండా మీ కుటుంబాన్ని సురక్షితంగా ఉంచవచ్చు.

ఉదాహరణకు మీకు రూ.60 లక్షల బ్యాంకు లోన్ ఉంటే రూ.1 కోటి కవరేజీతో టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవడం ఉత్తమం అని సూచిస్తున్నారు నిపుణులు. ఒకవేళ దురదృష్టవశాత్తు మీకు ఏదైనా జరిగితే, బీమా సంస్థ మీ కుటుంబానికి రూ.1 కోటి అందిస్తుంది. ఈ మొత్తంలో మీ కుటుంబం రూ.60 లక్షల అప్పును తీర్చివేయగలదు. మిగిలిన రూ.40 లక్షలు కుటుంబ ఆర్థిక అవసరాలకు తోడ్పడి, వారికి స్థిరత్వాన్ని చేకూరుస్తుంది.

**ఇది కూడా :**
**బ్యాంకు అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ విషయం ఖచ్చితంగా తెలియాల్సిందే!**

ఉదాహరణకు 26 సంవత్సరాల వయస్సు వారికి రూ.1 కోటి కవరేజీతో టర్మ్ ఇన్సూరెన్స్ ప్రీమియం సంవత్సరానికి సుమారు రూ.12,000 నుండి రూ.13,000 ఉంటుంది. ఇక్కడ గుర్తించుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఇది మీ వయస్సు, జీవనశైలి, ఆరోగ్య పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని గుర్తించుకోండి. అందుకే ఇప్పుడే టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవడం ద్వారా మీ కుటుంబ భవిష్యత్తును ఆర్థికంగా సురక్షితం చేసుకోండి. అయితే మీరు ఇంకా ముందుగానే ఇన్సూరెన్స్‌ను తీసుకున్నట్లయితే వెయ్యి రూపాయలలోపే ఉంటుంది.

ఇలా టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకున్నట్లయితే మీకు ప్రమాదం జరిగినా కుటుంబానికి భరోసా ఉంటుంది. వారు ఉప్పుల్లో కూరుకుపోవాల్సిన అవసరం ఉండదు. కుటుంబానికి ఈ టర్మ్ ఇన్సూరెన్స్ ఎంతో భద్రత ఇస్తుంది. అయితే తక్కువ వయస్సు ఉన్నప్పుడు ఇలాంటి పాలసీ తీసుకున్నట్లయితే మీరు చెల్లించే ప్రీమియం చాలా తక్కువగా ఉంటుంది. వయస్సు పెరిగే కొద్దీ మీ వార్షిక ప్రీమియం మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రీమియం కూడా వార్షికంగా లేదా నెలకు, మూడు, ఆరు నెలలకోసారి కూడా కట్టుకోవచ్చు. అయితే మీ వయస్సును బట్టి ప్రీమియంలో మార్పులు ఉండవచ్చు.

# 15 రోజుల్లో డెత్‌క్లెయిమ్ సెటిల్‌మెంట్..

కుటుంబంలో ఎవరైనా దూరమైతే వారి బ్యాంక్ ఖాతాలోని నగదును పొందాలంటే బ్యాంకుల చుట్టూ తిరగాల్సిందే. మరణ ధ్రువీక రణ పత్రం, పాస్‌బుక్, మరణిం చిన వ్యక్తి కుటుంబ సభ్యుడు అని తెలిపేలా రుజువు పత్రాలు వంటివి పట్టుకెళ్లినా ఒక్కోసారి పని జరుగుతుందన్న గ్యారెంటీ లేదు. దీంతో చిన్నమొత్తంలో నగదు ఉన్న సంద ర్భాల్లో కుటుంబసభ్యులు ఆ నగదును అలానే వదిలేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సులభతర విధానాన్ని పరిచయం చేసింది. డెత్ క్లెయిమ్ సెటిల్‌మెంట్ కోసం ఆన్‌లైన్ సదుపాయాన్ని తీసుకొచ్చింది. బ్యాంకు ఖాతాదారులు మరణించిన సందర్భాల్లో కుటుంబ సభ్యులు, వారి వారసులు బ్యాంకును సందర్శించకుండానే ఈ డెత్‌క్లెయిమ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.





రూ.15 లక్షల వరకు నగదు సెటిల్‌మెంట్‌కు ఎలాంటి థర్డ్ పార్టీ ష్యూరిటీ అవసరం లేదని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ పేర్కొంది. పైగా 15 రోజుల వ్యవధిలోనే క్లెయిమ్‌లను సెటిల్ చేస్తామని వెల్లడించింది. ఇందుకోసం ఐఓబీ పోర్టల్‌లో డెత్‌క్లెయిమ్ సెటిల్‌మెంట్ విభాగంలోకి వెళ్లి.. సంబంధిత డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. క్లెయిమ్ ఫారం, ఖాతాదారుడి డెత్ సర్టిఫికెట్, నామినీ గుర్తింపు పత్రాలను అప్‌లోడ్ చేయాలి. నామినీ లేని పక్షంలో ఇండెమ్నిటీ బాండ్, డిస్‌క్లెయిమర్ లెటర్, లీగర్‌హెయిర్ సర్టిఫికెట్ వంటివి సమర్పించాల్సి ఉంటుంది.





**ఆర్‌బీఐ మార్గదర్శకాల మేరకు..**

డెత్‌క్లెయిమ్‌లకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గతేడాది సెప్టెంబర్‌లో కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. చనిపోయిన వారి బ్యాంకు ఖాతాలు, లాకర్లకు సంబంధించిన క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిబంధనలను సవరించింది. 15 రోజుల గడువులోగా సెటిల్‌మెంట్ ప్రక్రియ పూర్తవ్వాలని, ఒక వేళ ఆలస్యమైతే నిర్దిష్ట పరిహారాన్ని నామినీలకు ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టంచేసింది. 2026 మార్చి 31లోపు అన్ని బ్యాంకులూ ఈ మార్గదర్శకాలను పాటించాలని సూచించింది. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్ సౌలభ్యాన్ని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ తీసుకొచ్చింది. మిగిలిన బ్యాంకులూ ఈ తరహా సదుపాయాన్ని తీసుకొచ్చే అవకాశం ఉంటుంది.

# కుప్పకూలిన వెండి ధరలు..

**గంటల్లోనే రేట్లు తారుమారు.. ఒకేసారి ఎంత తగ్గిందంటే..?**

ప్రపంచవ్యాప్తంగా పసిడి ధరల్లో అస్థిరత కొనసాగుతోంది. జనవరిలో గోల్డ్ రేటు రూ.1.90 లక్షల మార్క్‌కు చేరుకోగా.. వెండి ధర రూ.4 లక్షల మార్క్‌ను అధిగమించి ఆల్ టైం రికార్డ్ దిశగా దూసుకెళ్లాయి.

ఒకే రోజు రూ.5 వేలు తగ్గుదల

బుధవారం వెండి ధర ఒకేరోజు రూ.5 వేల మేర పడిపోయింది. బుధవారం కేజీ సిల్వర్ రూ.2.60 లక్షలకు చేరుకుంది. మంగళవారం ఈ ధర రూ.2.65 లక్షల వద్ద స్థిరపడింది. నిన్నటితో పోలిస్తే ఇవాళ కేజీ వెండిపై రూ.5 వేలు తగ్గుముఖం పట్టింది. హైదరాబాద్‌లో కేజీ వెండి ప్రస్తుతం రూ.2.60 లక్షలుగా కొనసాగుతోంది. విజయవాడ, విశాఖపట్నంలో కూడా ఇదే ధరలు ఉన్నాయి. ఇక బెంగళూరులో బుధవారం కేజీ సిల్వర్ రేటు రూ.2.55 లక్షలుగా ఉంది. నిన్న ఈ ధర రూ.2.60 లక్షలుగా ఉంది. ఇక చెన్నైలో ప్రస్తుతం రూ.2.60 లక్షలుగా ఉండగా.. నిన్న రూ.2.65 లక్షల వద్ద స్థిరపడింది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో రూ.2.55 లక్షలుగా ఉంది.



నిన్నటితో చూస్తే అన్ని ప్రాంతాల్లో కేజీ వెండిపై రూ.5 వేలు తగ్గిందని చెప్పవచ్చు. సిల్వర్ కొనుగోలు చేయాలనుకునేవారికి ఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు.

# మసీదులు, ఈద్గాల వద్ద మౌళిక వసతులను ఏర్పాటుచేయాలి

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18 (నినాదం) :** కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో బిఆర్ ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అధ్యక్షతన రంజాన్ పవిత్ర మాస ఉప వాస దీక్షల ఏర్పాట్లపై అధికా రులు, మత పెద్దలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం శాంతి, సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ముస్లిం మతానికి చెందిన అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా, ప్రశాంతంగా పండుగను జరుపుకునేలా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. మసీదుల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సదుపాయం, వీధి దీపాల ఏర్పాటు, రహదారుల శుభ్రత, చెత్త తరలింపు, వీధి కుక్కల బెడద వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ఉపవాస దీక్షలు చేసే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అనంతరం మసీదుల వద్ద నెలకొని ఉన్న సమస్యలు, ఏర్పాట్లపై ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు శంకర్ సింగ్, శ్రీపాద రావు, లావణ్య, సాబేర్ అలీ, క్రిష్ణా రెడ్డి, ఎమ్మార్వోలు అశోక్, రాజేశ్వర్ రెడ్డి, ఉమామ హేశ్వర్ రెడ్డి, వాటర్ వర్క్స్ డీజీఎం రవి నాయక్, వికాస్, విద్యుత్ శాఖ ఏడీఈ శ్రీకాంత్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో అభివృద్ధి సాధించాలి

### సూరారంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను ప్రారంభించిన సొంటి రెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18 (నినాదం) :** యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి కలిగించే చిరు వ్యాపారాలు ఏర్పాటు చేసుకొని అభి వృద్ధిని సాధించాలని టిపిసిసి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని సూరారం డివిజన్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన మరలింగ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. యువత ఉద్యోగాల కోసం సమయాన్ని వృధా చేసు కోకుండా ఉద్యోగాలు సాధించేవరకు స్వ యం సమృద్ధి పొందుటకు అవసరమైన ఉపాధి అవకాశాలు కల్పించుకొని ముందు కు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ ,కుల్దీప్ , జస్బీర్, పవన్ ,పాల్గొన్నారు.






## ఎలక్ట్రికల్ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 18(నినాదం) :** సమ్మర్ యాక్షన్ ప్లాన్ వర్క్ లో భాగంగా రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని పూర్తిగా దెబ్బతిన్న వైర్లను బుధవారం బిజెఆర్ నగర్ బస్తీ దవాఖాన నుండి ఉప్పలమ్మ గుడి వరకు జరుగుతున్న పనులను మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ఎలక్ట్రికల్ ఏఈ గోపాల్ తో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ దీని వల్ల బిజెఆర్, సత్తి రెడ్డి కాలనీ, సత్యారాఘవేంద్ర కాలనీ, వెంకటేశ్వనగర్, ప్రేమ్ విజయ్ కాలనీ తదితర ప్రాంతాలలో ఓల్టేజ్ సమస్య తీరనుందని, కరెంట్ అంత రాయములు ఏర్పడకుండా ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో ఎలక్ట్రికల్ సిబ్బంది రెడ్యానాయక్, ఉపేందర్, ఆంజనేయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి రెడ్డిపై అసత్య ఆరోపణలు సరికాదు

### రెడ్డి శ్రీనివాస్,నర్సిములు ముదిరాజ్



**కొడంగల్, ఫిబ్రవరి 18(నినాదం) :** మద్దూ రు మున్సిపల్ ఛైర్మన్ పదవి కేటాయింపు విషయంలో తిరుపతి రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్, మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూళ్ళ నర్సింలు ముది రాజ్ లు అన్నారు. బుధవారం కొడంగల్ లో వారు మాట్లాడుతూ, మద్దూరు మున్సిపల్ ఛైర్మన్ పదవి కేటాయింపు విషయంలో రేవంత్ రెడ్డి గాని, తిరుపతి రెడ్డి గాని,మండల పార్టీ అధ్యక్షుడు గాని ఎవరికీ హామీ ఇవ్వలేదని,ఎవరి పేరును కూడా ముందస్తుగా ప్రకటించలేదని కొట్టి పారేశారు. ఈవిషయాన్ని సాకుగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ లను అణచి వేస్తుందని ప్రచారం చేయడం సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ముదిరాజ్ లకు సముచిత స్థానం దక్కుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో వెంకటయ్య ముదిరాజ్, బాల్ రాజ్ ముదిరాజ్, మల్లయ్య ,రమేష్, ప్రకాశ్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా 'విశిష్ట ప్రతిభా రత్న' అవార్డుతో మెరిసిన సెరినిటీ విద్యార్థులు

### కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి



**కీసర/మల్కాజిగిరి, ఫిబ్రవరి 18 ( నినాదం) :** హిందీ సేవా సదన్ మహావిద్యాలయ్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన నాగారం సెరినిటీ పాఠశాల విద్యార్థులు హరిక, ఆరాధ్య గవర్నర్ చేతుల మీదుగా 'విశిష్ట ప్రతిభా రత్న' పురస్కారం అందుకోవడం పాఠశాలకు గర్వకారణమని సెరినిటీ కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి అన్నారు. రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానం సాధించి రూ.2,500 నగదు పురస్కారం, బంగారు పతకం, ప్రశంసా పత్రం అందుకోవడం విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నామని, ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందిస్తూ, విద్యార్థులను పాఠశాల తరపున బుధవారం విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించి పాఠశాల పేరును రాష్ట్ర స్థాయిలో మరింత ప్రతిష్ఠాత్మకంగా నిలబెట్టాలని ఆకాంక్షించారు.





# నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

### నియోజకవర్గం లోని పలు అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి భేటీ

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 18 (నినాదం) :** మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్దే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు మెరుగైన వైద్యం, విద్యా, క్రీడా, మౌలిక సదుపాయాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. మౌలాలి, గౌతమ్ నగర్ డివిజన్‌లోని ఏకలవ్య నగర్ ప్రాంతాల్లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల నిర్మాణానికి తగిన ప్రభుత్వ భూములను కేటాయించాలని, వినాయక్ నగర్ డివిజన్, సఫిల్‌గూడలో ఇప్పటికే కేటాయించిన ప్రభుత్వ భూమికి బదులుగా, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయ స్థలాన్ని



కేటాయించాలని, యాప్రాల్‌లో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ స్థలాన్ని రక్షిస్తూ, దానిని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. బ్రాహ్మణ సంఘం కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించాలని, నేరేడ్ మేట్, ఆర్.కే.పురం, అంతయ్య కాలనీలలో ఉన్న కమ్యూనిటీ స్థలాలను పరిరక్షించాలని అభ్యర్థించారు. అల్వాల్ భూదాన్ భూముల్లో స్టేడియం, క్రీడా మైదానాల నిర్మాణానికి తగిన స్థలం కేటాయించాలని, ఆర్.కే.పురం ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల ప్రభావితమవుతున్న ఆర్మీ భూముల్లో ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న పేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని, ఏఓసీ అదనపు రోడ్ నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయించాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపన కోసం తగిన స్థలం కేటాయించాలని, వక్ఫ్ ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చిన సెక్షన్ 22ఏ నుండి తొలగించాలని పలు సమస్య లపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా పరిపాలన సహకారం అందించాలని కోరామని, జిల్లా కలెక్టర్ వినతులను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, రావుల అంజయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మరకత శ్రీలక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలు



**అల్వాల్, ఫిబ్రవరి 18( నినాదం):** కానాజిగూడ డైరీ ఫార్మ్ రోడ్లో వెలిసినప్రపంచంలోనే అరుదైన మరకత శ్రీ లక్ష్మీ గణపతి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి సుప్రభాత సేవ ,విశేష అభిషేకాలు, ప్రత్యేక హోమాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి . దర్బారు సేవలో బుధ ,శుక్ర, ఆదివారం ఆలయ అన్నదాన ట్రస్ట్ కు భూ దాన యజ్ఞంలో పాల్గొన్న వారి పేర్లు గోత్రనామాలు స్వామి వారికి విన్నవించే సంప్రదాయము కొనసా గుతుందని ,ఆలయ అభివృద్ధికి భక్తుల సహాయ సహకా రాలు ఎంతైనా అవసరమని ,భక్తులను కోరారు. ఈ కార్యక్ర మంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదా లు స్వీకరించి ,అన్నప్రసాద వితరణ లో పాల్గొన్నారు.

## ఉర్సు-జాతర, ప్రార్థనలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18 (నినాదం) :** హెచ్ఎంటి రోడ్ లోని ఫైజుద్దీన్ షా ఖాద్రి దర్గా వారి ఆహ్వానం మేరకు ఉర్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. అనంతరం దర్గా లో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ ప్రజలందరికీ రంజాన్ మాస ప్రారంభ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజా భాయ్, మక్బుల్, షాకీర్, మహమ్మద్ చోటు, మల్లం శీను, తోకల శీను, స్థానిక డివిజన్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డు సమస్యల పరిష్కారమే నా లక్ష్యం..!

### 18 వ వార్డు కౌన్సిలర్ సరస్వతి నరేందర్



**దుబ్బాక, ఫిబ్రవరి 18( నినదం) :** వార్డ్ లో ఉన్న సమ స్యల పరిష్కారమే ధ్యే యంగా పని చేస్తానని, ప్రజా సమస్యలే నా సమస్యగా అనుకొని పనిచేస్తానని దుబ్బా క మున్సిపల్ 18 వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి నరేం దర్ లు అన్నారు. బుధ వారం మాట్లాడుతూ... వార్డులోని కొన్ని నెల లుగా డ్రైనేజ్ సమస్యను దగ్గరుండి పరిష్క రించారు. వార్డులోని ఓటర్లు ఓటు వేసి గెలిపిం చినం దుకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు లో ఏ సమస్య అయినా చెప్పగానే పరిష్కరిచే దిశగా పనిచేస్తానని ఆమె అన్నారు. 18 వ వార్డు నాడు అభివృద్ధిలో కొంటుప డిందని... నేడు వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు. ఏ రాత్రి అయినా ఫోన్ చేయగానే స్పందిస్తానని ఆమె తెలిపారు. వాడు ప్రజా సమస్యల ధ్యేయంగా పనిచేస్తున్నానని పేర్కొ న్నారు. సమస్యలు ఉంటే చెప్పిన వెంటనే పరిష్కారం దిశగా కృషి చేస్తానని ఆమె అన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో గరీబోళ్లందరికి.. ఇందిరమ్మ ఇండ్లు

### మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్



**జవహర్ నగర్, ఫిబ్రవరి 18 (నినాదం):** తెలంగాణలోని ఇందిరమ్మ రాజ్యంలో గరీబోళ్లందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని వేగవంతం చేశారని జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ ఐదవ డివిజన్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన ధనలక్ష్మి చంద్రమౌళి దంపతులకు ఇటీవలే "ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం" మంజూరవగా లబ్ధిదారులు ధనలక్ష్మి చంద్రమౌళి దంపతులు బుధవారం ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశ



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ, ప్రగతి పథం... జనహితం... మన తెలంగాణ... ప్రజా ప్రభుత్వమని అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు దక్కాలనే ఆశయంతో ఈ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. రిబ్బన్ కట్ చేసి అనంతరం నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్, రాజ్ కుమార్ గౌడ్, పలాస కిరణ్ కుమార్, వెంకటేష్ గౌడ్, రాజు యాదవ్, చింతల శ్రీనివాస్, గండి సునీత, సరిత, తదితరులు పాల్గొన్నారు

# భారతదేశం భిన్నత్వంలో.. ఏకత్వానికి ప్రతీక

ఐక్యమత్యంగా జీవనం సాగిద్దాం
రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న
రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు
ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ
అధ్యక్షుడు పాషా మియా





**జవహర్ నగర్, ఫిబ్రవరి 18 (నినాదం):** విద్వేషాలను దూరం చేసి ఐకమత్యంగా జీవనం సాగిద్దామని కోవాబన్ వివాదాన్ని దుష్ప్రచారం చేయవద్దని భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు పాషామియా అన్నారు. ఇటీవల సమ్మక్క సారక్క జాతరలో చోటు చేసుకున్న కోవాబన్ వివాదాన్ని అపహస్యం చేయడాన్ని నిరసిస్తూ గ్రేటర్ హైదరాబాద్ పరిధి జవహర్ నగర్ దేవేందర్ నగర్ లో ముస్లిం కమిటీ కార్యదర్శి కాలేషా ఆధ్వర్యంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల సమక్షంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా కోవాబన్ పై రాద్ధాంతం చేసి యూట్యూబ్లో మీడియాలో పలువురు అసత్యపు ప్రచారం చేసిన వారిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పొట్ట చేత పట్టుకొని కర్నూలు నుండి వచ్చి సమ్మక్క సారక్క జాతరలో కోవాబన్ అమ్ముతున్న షేక్షావలి, జావేదులపై ఫుడ్ జీహాది అంటూ అసత్యపు ప్రచారం చేయడం తగదని అలాంటి వారి పట్ల అసలైన మీడియా మిత్రులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. మతపరమైన ఆరోపణలతో వ్యాపారులను బెదిరించడం సరికాదని సదరు వ్యాపారులు దశాబ్దాల కాలంగా కోవా బన్నులను అమ్మతో కుటుంబాన్ని పోషించుకుంటున్నారని పేర్కొన్నారు. మత ప్రాంతీయ తత్వాలకు రగల్చేలా రాజకీయం చేయొద్దని సమరస్యానికి సోదర భావానికి మారుపేరుగా ప్రతి ఒక్కరు నిరవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, అభ్యుదయ రచయిత షేక్ మీరా, ఏఐఎఫ్ టు యు అధ్యక్షుడు మల్లేష్, ఇప్టు జాతీయ కన్వీనర్ షేక్షావలి, పెరక సునీత, మహినుద్దీన్, వహీద్, సయ్యద్, అలీ, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫోరమ్ ఫర్ ఫిజికల్ సైన్స్ (ఎఫ్‌పిఎస్‌టి) ఆధ్వర్యంలో భౌతిక రసాయన శాస్త్ర ప్రతిభా పరీక్ష

**దుబ్బాక ఫిబ్రవరి 18( నినాదం) :** స్థానిక బాలికల ఉన్నత పాఠశాల దుబ్బాక నందు ఈరోజు ఉదయం 11 గంటలకు భౌతిక రసాయన శాస్త్ర ప్రతిభా పరీక్షలు మండల స్థాయిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిసిఇబి సెక్రెటరీ శ్రీ టి చక్రపాణి గారు విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అలాగే విశిష్ట అతిథులుగా స్థానిక కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ పట్నం భూపాల్ గారు మరియు ధర్మాజీపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ.బి రవీందర్ గారు పాల్గొన్నారు. దుబ్బాక మండలంలోని వివిధ పాఠశాలల నుండి 8వ తరగతి ,9వ తరగతి నుండి విద్యార్థిని విద్యార్థులు ముగ్గురు పాల్గొనడం జరిగింది. ఈ ప్రతిభ పరీక్షలో మొదటి బహుమతి సిహెచ్ శివకుమార్ జెడ్ పి హెచ్ ఎస్ గంభీర్పూర్ , గైడ్ టీచర్ సంజీవయ్య, రెండవ బహుమతి జే.రశ్మిత కేజీబీవీ .దుబ్బాక్ ,గైడ్ టీచర్ చంద్రకళ, మూడవ బహుమతి ఎన్.ఆశాజ్యోతి జడ్పిహెచ్ఎస్ .హబ్సిపూర్ గైడ్ టీచర్ కృష్ణ లను మెమొంటో బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ జిల్లా అధ్యక్షులు శ్రీ డాక్టర్ మొహమ్మద్ సాదత్ అలీ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షలకు అనుగుణంగా సిద్ధం కావడానికి ఈ ప్రతిభా పరీక్ష ఉపయోగపడుతుందని తెలిపారు. ఇక్కడ మొదటి ముగ్గురు విద్యార్థులు జిల్లాస్థాయి ,రాష్ట్రస్థాయిలో జరిగే ప్రతిభ పరీక్షలలో పాల్గొంటారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ.పట్నం భూపాల్ గారు మాట్లాడుతూ ఇలాంటి ప్రతిభా పరీక్షలు విద్యార్థుల్లో



సృజనాత్మకతకు మరియు పోటీ పరీక్షలకు ఉపయోగపడుతుందని తెలిపారు ఈ సందర్భంగా నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ రవీందర్ గారు మాట్లాడుతూ విద్యార్థులు అందరు కూడా భౌతిక రసాయన శాస్త్ర సరళని అర్థం చేసుకొని భవిష్యత్తులో పోటీ పరీక్షలు సులభంగా అధిగమించడానికి ఇది ఎంతో సహాయపడుతుందని విద్యార్థులు దీని అవకాశంగా తీసుకొని వారి యొక్క ప్రతిభను మెరుగుపరచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ఆర్పీలు శ్రీ రామచంద్ర రెడ్డి ,జి నాగేశ్వర్ మరియు రామ చంద్రం ఉపాధ్యాయులతో పాటు మండల స్థాయి ఉపాధ్యాయులు శ్రీ జె .ప్రణయ్ శ్రీమతి.చంద్రకళకళ, సంజీవులు, జె కృష్ణ, టి మల్లారెడ్డి రామచంద్రారెడ్డి వెంకట్ , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నివారణకు పటిష్ట చర్యలు : ప్రదీప్ కుమార్

**రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 18 (నినాదం) :** కుష్టి వ్యాధి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రోగులకు మెరుగైన వైద్యం అందించటమే మన ముందున్న లక్ష్యమని ఎన్ హెచ్ ఆర్ సి లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం రంగారెడ్డి జిల్లాకు విచ్చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనమునకు చేరుకున్న ఎన్ హెచ్ ఆర్ సి లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్ కు అదనపు జిల్లా కలెక్టర్ శ్రీ శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, డా. లలితా దేవి, అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, డా. పాపారావు గార్లు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఎన్ హెచ్ ఆర్ సి లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ కె.శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నారు. కుష్టు వ్యాధి నియంత్రణ చర్యలు అమలు, అలాగే వ్యాధి బారిన పడిన వ్యక్తుల మానవ హక్కుల పరిరక్షణ అంశాలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి స్పెషల్ లెప్రసి మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్ మాట్లాడుతూ, కుష్టు వ్యాధి బారిన పడిన వ్యక్తుల హక్కులు, గౌరవం అలాగే సామాజిక సమానత్వాన్ని రక్షించడం ఎన్‌హెచ్‌ఆర్‌సి యొక్క ముఖ్య బాధ్యతని అన్నారు. కుష్టు వ్యాధి అనేది ప్రాచీనకాలం నుండి




వస్తున్న వ్యాధి అని ఇది పూర్తిగా నయం చేయగలిగిన వ్యాధి అని, సమయానికి మెరుగైన ఔషధ చికిత్స (ఎండిటి) అందిస్తే పూర్తిస్థాయిలో నివారణ సాధ్యమని తెలిపారు. అయితే ఆలస్యంగా గుర్తించబడితే శాశ్వత వికలాంగతకు దారితీయవచ్చని అన్నారు. కుష్టు వ్యాధిని కేవలం వైద్య సమస్యగా కాకుండా, అపోహలు, సామాజిక వివక్షతో ముడిపడిన సామాజిక సమస్యగా కూడా పరిగణించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపు, తొందరగా గుర్తింపు, ఆరోగ్య సేవలకు సులభ ప్రాప్తి, సామాజిక భద్రతా పథకాలు అలాగే విభాగాల మధ్య సమన్వయంతో హక్కుల ఆధారిత సమగ్ర దృక్పథం అవలంబించాలని అన్నారు. అలాగే జిల్లాలో వివిధ శాఖల ద్వారా లెప్రసీ బాధితులకు అందుతున్న వసతులపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి జిల్లాలో కుష్టు నియంత్రణ కార్యక్రమంకు సంబందించిన వివరాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. తరువాత జిల్లా కుష్టు వ్యాధి గ్రస్తుల వివరాలు వారికి అందుతున్న వివిధ ప్రభుత్వ పథకాలు, మానవ హక్కుల ప్రతినిధి, డా. నాయక్, శాఖల వారీగా సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే, కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించడం సాధ్యమవు తుందని, కుష్టు వ్యాధిగ్రస్థులకు అన్ని ప్రభుత్వ పథకాలు అందేలా, అందరు అధికారులు మానవత్వంతో పని చేయాలని సూచించారు. కుష్టు వ్యాధి కార్యక్రమం జాయింట్ డైరెక్టర్, డా. జాన్ బాబు కుష్టు వ్యాధి వ్యాప్తి జరిగే విధానం, లక్షణాలు, చికిత్స, కుష్టు వ్యాధి నియంత్రణ లో అందరి పాత్రను పూర్తిగా విశదీకరించారు. చివరగా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. పాపారావు గారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, ఇతర శాఖల జిల్లా అధికారులు, జిల్లా ప్రాజెక్ట్ అధికారి, డా. అంబికా, ఇబ్రహీంపట్నం ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. లక్ష్మి ప్రసన్న, జిల్లా పారా మెడికల్ అధికారి, శ్రీమతి సులోచన, డిప్యూటీ పారా మెడికల్ అధికారులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల నిర్మూలన సమిష్టి బాధ్యత

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, ఫిబ్రవరి 18(నినాదం)**

మాధకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులతో పాటు ఉపాధ్యాయులు, యువత, తల్లిదండ్రులు సమిష్టిగా మత్తు పదార్థాల నిర్మూలనకు సహకరించాలని కోరారు. పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాధకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్స్ లో అమ్మకాలను పరిశీలించాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. వైద్యుల చీటీ లేకుండా మత్తు కలిగించే మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్ పైనే కాకుండా మద్యపానం, ధూమపానం అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. జిల్లాలో అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పోలీస్, ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, డ్రగ్స్ నిర్మూలనకు పోలీసు శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, అమ్మకం తదితర అంశాల్లో జనవరి 2025 నుండి జిల్లాలో ఇప్పటివరకు 37 కేసులు నమోదు చేశామని అన్నారు. 87 మంది నిందితులను అరెస్టు చేశామని తెలిపారు. జిల్లాలో 42 కిలోల 225 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే డ్రగ్స్ డిడక్షన్ కిట్ల ద్వారా తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు. డ్రగ్స్ అమ్మకాలు, వినియోగం, రవాణా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## పది ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

### అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత

**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 19 (నినాదం)**

ఎస్ఎస్సి పరీక్షల సన్నద్ధతకై జిల్లా అధికారుల సమన్వయ సమావేశం బుధవారం రోజున కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత ఆధ్వర్యంలో 2025 -26 సంవత్సరానికి ఎస్ఎస్సి పరీక్షల సన్నద్ధతకై అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) బి. ఎస్. లత మాట్లాడుతూరాబోయే ఎస్ఎస్సి పరీక్షల కోసం అన్ని శాఖలు సమర్ధ వంతంగా సన్నద్ధం కావాలని, విద్యార్థులకు ఎట్టి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ పరీక్షా కేంద్రాల దగ్గర ఎటువంటి లోటుపాట్లు లేకుండా విద్యార్థులకు ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని వివరిస్తూ వైద్య సదుపాయం, రవాణా సౌకర్యం, పోస్టల్ శాఖపరమైన చర్యలు, 144 సెక్షన్ అమలు చేయడం లాంటివి, విద్యుత్ సౌకర్యం, ప్రమాదాల పట్ల ,విద్యార్థుల భద్రతా పట్ల ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని విద్యార్థులు 100 శాతం లక్ష్యాలను సాధించుటకు తోడ్పాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము మరియు జిల్లా పరీక్షల విభాగం అధికారి నరేందర్, జిల్లా స్థాయి అధికారులు, పోలీసు , రెవెన్యూ , వైద్య ఆర్టీసీ, ట్రెజరీ, ఫైర్ అండ్ సేఫ్టీ , జిల్లా పంచాయతీ శాఖ, విద్యుత్ శాఖ, పోస్టల్ శాఖ, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మరియు తదితరులు హాజరయ్యారు.

# రంజాన్ పండుగకు ఏర్పాట్లు చేయండి

## జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్



**కరీంనగర్, ఫిబ్రవరి 18(నినాదం)**

రేపటి నుండి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలసి రంజాన్ ఏర్పాట్లు చేయలని కోరెందుకు వెళ్తే వారు అందుబాటు లో లేనందున అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ని కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 30 రోజుల ఉపవాస దీక్షలు ప్రారం సందర్భంగా నగరం. లోని మస్జిద్ లలో మంచి నీరు విద్యుత్ శానిటేషన్ సౌకర్యం పండుగకు ముందు, ఈద్గా ఖబ్రస్తాన్ ల వద్ద చెట్లు మొదలగు శుభ్రత టెంట్స్ గ్రీన్ మ్యాట్ మంచి నీరు ఫ్రాస్ట్ ఎయిడ్ బాక్స్, కల్పించాలని, నగరం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు ల రక్షణ కలిపించాలని, ఫుట్ పాత్ ల మీద వ్యాపారం చేసుకునే వారిని షాప్స్ హోటల్స్ వారిని ట్రాఫిక్ పోలీసుల తో ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యంగా ఉపవాస దీక్షలు ఉండే కొందరు సమయ పాలన ఉండక హోటల్స్ లలో (సహేరి) ఉపవాస దీక్ష మొదలు ఆహారం తినడం హోటల్స్ లలో చేస్తారు కావున హోటల్స్ లకు రాత్రి నుండి ఉదయం 5 గంటల వరకు తెరచి ఉండాలి దినికి పోలీసు శాఖ వారు సహకరించాలని కోరారు. హరీశ్ హలీం దుకాణాలను రాత్రి 12 గంటల వరకు ఉండేవిధంగా సహకరించాలని కోరుచున్నాము ఉపవాస దీక్ష విరమణ సమయం సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు బజార్ లలో ట్రాఫిక్ చాలా ఉంటుంది ఆ సమయం లో ట్రాఫిక్ పోలీసులు మాకు సహకరించాలని, మొదటి 20 రోజుల ఉపవాస దీక్షలు చివరి 10 రోజుల ఉపవాస దీక్షలు రాత్రి వేళల్లో ప్రత్యేక నమాజులు ఉంటాయి ఇంటి నుంచి మస్జిద్ కు రాత్రి వేళల్లో వస్తుంటారు వెళ్తుంటారు కావున అవచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు రక్షణ కల్పించాలని,శాంతి యుతము గా ఉన్న నగరం లో హిందూ, ముస్లిం లు గంగా జమున తహెజీబ్ ల ఉంట్టుంన్న మన మధ్య కొన్ని మత శక్తులు కొట్లాటలు పెట్టకుండా తగిన పోలీసుల రక్షణ,కల్పించాలని కలెక్టర్ కలిసి కోరడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ పక్షాన జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నేహాల్ అహ్మద్ లయీఖ్ ఖాద్రీ అబ్దుల్ రహ్మాన్ మొహమ్మద్ కలిమొద్దీన్ షెబాన మొహమ్మద్ హనీఫ్ జమీల్ ఉద్దీన్ సయ్యద్ కరీం పాషా భాయ్ ఎండీ సలీం ఆరిఫ్ ఖాన్ ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు జమ్మికుంట విద్యార్థిని ఎంపిక



**జమ్మికుంట, ఫిబ్రవరి 18 (నినాదం)**

జమ్మికుంట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎన్ లిఖిత రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు దామర సుధాకర్ తెలిపారు. ఈనెల 20 నుండి 23 వరకు నల్గొండలో జరగనున్న పోటీలలో హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థిని ఎంపిక పట్ల మండల విద్యాధికారి హేమలత పాఠశాల పిడి శ్రీమతి శ్రీలత తో పాటు తదితరులు అభినందించారు.



## మాజీ కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట ఫిబ్రవరి 18 (నినాదం)**

మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన రొంటాల సుహాసిని బుధవారం విద్యానగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్ దంపతులను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. తన గెలుపుకు సహకరించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చైర్ పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన సుహాసినిని తోట రాజేంద్రప్రసాద్, ఇతర కాంగ్రెస్ నాయకులు సాదరంగా ఆహ్వానించారు. పూల బొకేలు అందజేసి, శాలువాతో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన రేణికుంట్ల సందీప్ (యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్), చిట్యాల రేవంత్ (హుజురాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ సెక్రటరీ) కేసరి మధుకర్ రావు, దిల్ శ్రీనివాస్, పుల్ల అద్భుత రావు, ఎం నిఖిల్ ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.



## గురువు ఆశీర్వాదం తీసుకున్న మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్

**జమ్మికుంట, ఫిబ్రవరి 18 (నినాదం)**

జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన మొలుగు ప్రశాంత్ తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ ఆవిర్నేని సుధాకర్ రావు ఆశీస్సులు తీసుకున్నారు. బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తనకు విద్యాబుద్ధులు నేర్పి తన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ ఆవిర్నేని సుధాకర్ రావు వద్దకు వెళ్లి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. సుధాకర్ రావు ప్రశాంత్ తో పాటు అతని సోదరి ప్రణీత ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించి అభినందించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత కష్టపడి ఉన్నతమైన పదవులు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చెరువులో దూకి మహిళ మృతి

**మల్లాపూర్, ఫిబ్రవరి 18 (నినాదం ) :**



చెరువులో దూకి మహిళ ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన ఘటన మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పుల్లూరి బాలయ్య గత కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అతనికి ఇద్దరు భార్యలు మొదటి భార్య గంగు మృతి చెందిన తర్వాత మృతురాలు పుల్లూరి నీల ను పెండ్లి చేసుకున్నాడు. వారికి కూతురు, కుమారుడు చింతల రమ, పుల్లూరి రమేష్ సంతానం ఇద్దరికీ వివాహం జరిగినది. రమేష్ ప్రస్తుతం ఉపాధి కొరకు కోరుట్లలో ఉంటూ జీవిస్తున్నాడు. మృతురాలు గత మూడు నెలల క్రితం కింద పడి ఎడమ చేయి విరిగినది. అప్పటినుండి మానసికంగా కృంగిపోతూ బాధపడుతుండేదని తెలిపారు. ప్రస్తుతం ఇంటిలో మృతురాలు ఒంటరిగా ఉంటూ బాధపడుతూ ఉండేదని ఈ క్రమంలో ముత్యంపేట గ్రామ శివారులో బూస అనిల్ తోట పక్కన ఉన్న చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని తెలిపారు. మృతురాలి కుమార్తె చింతల రమ భర్త రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు.

## పన్నుల వసూళ్లలో మున్సిపాలిటీని మొదటి స్థానంలో ఉంచుదాం

### ఈనెల చివరి వరకు పూర్తి పన్నులు వసూలు చేయాలి

### సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన మున్సిపల్ కమిషనర్ ఆయాజ్






**జమ్మికుంట, ఫిబ్రవరి 18 (నినాదం)**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఇంటి పన్నులు, నల్ల పన్నుల వసూళ్లలో వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి కమిషనర్ మహమ్మద్ అయాజ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జమ్మికుంట మున్సిపాలిటీ పన్నుల వసూళ్లలో మొదటి స్థానం నిలిచిందని, అదే ఉత్సాహంతో ఈ ఆర్థిక సంవత్సరం ఈ నెల 28వరకు పన్నుల వసూళ్లు పూర్తి చేయాలన్నారు. ఇప్పటికీ జమ్మికుంట మున్సిపాలిటీ టాప్ 5 స్థానంలో ఉందని ఈ నెల 28వరకు కష్టపడితే పన్నులు వసూళ్ళు పూర్తి చేయవచ్చన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో మూడు కోట్ల ఇంటి పన్ను వసూళ్లు చేసినందుకు గాను సి.డి.ఎం.ఎ నుండి నిధులు మంజూరు అయ్యాయని, ఇప్పుడు అదే మాదిరిగా పన్నులు వసూళ్ళు చేసి మరికొన్ని నిధులు మంజూరు చేసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. గతంలో ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధుల సహకారంతో పన్నుల వసూళ్లలో మొదటి స్థానంలో నిలిచామని, ఈ ఆర్థిక సంవత్సరం పూర్తి స్థాయిలో పన్నులు వసూలు చేయడంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం పన్నుల వసూళ్ళు 100శాతం పూర్తి చేసిన మొదటి వార్డు వార్డు ఆఫీసర్ G పోచం ను ఆయన అభినందించారు. పన్నుల వసూళ్లలో సహకరిస్తున్న ప్రజలకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, AE వికాస్, జె.ఏ.ఓ రాజశేఖర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, రాజ్ కుమార్, దీపిక, రెవెన్యూ అధికారి భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శ్రీనివాస్ లతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం



**జమ్మికుంట, ఫిబ్రవరి 18 (నినాదం)**

జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో బుధవారం రోజున రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల సమక్షంలో పొలాలవద్ద ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ యాదవ్, ఫీల్డ్ కోఆర్డినేటర్ దాట్లరమాదేవి గారి ఆధ్వర్యంలో 20 లీటర్ల అగ్ని అస్త్రం తయారు చేయడం జరిగింది. తయారీ దాని యొక్క ఉపయోగాలు రైతులకు వివరించడం జరిగింది. అలాగే వారికీ ప్రకృతి వ్యవసాయం లోని పద్ధతులను క్లుప్తంగా రైతులకు కుమార్ యాదవ్ గారు వివరించడం జరిగింది. గ్రామంలోని ప్రతియొక్క రైతు ప్రకృతి వ్యవసాయం చేయడానికి ఆసక్తి చూపాలని దానివల్ల నేల ఆరోగ్యం, పర్యావరణ కాలుష్యం కలుషితం కాకుండా ఉంటుంది అలాగే రైతుకి పెట్టుబడి తగ్గుతుందని కుమార్ యాదవ్ గారు రైతులకు చెప్పడం జరిగింది.

## డివిజన్ సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తా

### 50వ డివిజన్ ప్రజల రుణం తీర్చుకోలేనిది..కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు




**కరీంనగర్, ఫిబ్రవరి 18(నినాదం)**

కరీంనగర్ పట్టణం 50 డివిజన్ ప్రజలు తనపై విశ్వాసం, నమ్మకంతో మున్సిపల్ ఎన్నికల్లో అందించిన విజయం జీవితంలో మర్చిపోలేనిదని, డివిజన్ ప్రజల రుణం తీర్చుకోలేనిదని , డివిజన్ సమగ్రాభివృద్ధి కోసం కృషిచేసి ప్రజల రుణం తీర్చుకునే ప్రయత్నం చేస్తానని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు. ఎన్నికల్లో విజయాన్ని అందించిన 50వ డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, బుధవారం రోజున కార్పొరేటర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు పర్యటించారు. ఈ సందర్భం గా డివిజన్లోని పలు ప్రాంతాల్లో ప్రముఖులు బోయిన్పల్లి ప్రవీణ్ రావును అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రావు మాట్లాడుతూ, 50 డివిజన్ ప్రజలు ఎన్నికల్లో తనపై చూపిన ప్రేమ , అభిమానం స్పష్టంగా ఎన్ని కల్లో కనిపించిందని, ప్రజలు ఆశీర్వదిస్తేనే కార్పొరేటర్ గా విజయం సాధించానని తెలిపారు. డివిజన్ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా డివిజన్ సమగ్రాభివృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు.



## ఎంపేడు జమ్మికుంట ఆర్టీసీ బస్సు సర్వీస్

### ప్రారంభించిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్

**జమ్మికుంట ఫిబ్రవరి 18 (నినాదం)**

టేకుమట్ల మండలం ఎంపేడు గ్రామం నుండి జమ్మికుంట వరకు వయా వావిలాల మీదుగా నడిచే ఆర్టీసీ బస్సు సర్వీసును భూపాలపల్లి ఎమ్మెల్యే గం డ్ర సత్యనారాయణ రావు బుధవారం ప్రారంభించారు.ఈ కొత్త బస్సు సర్వీస్ ప్రారంభంతో ఎంపేడు, వావిలాల పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభతరం కానుంది. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు సాధారణ ప్రజలకు జమ్మికుంటకు వెళ్లడం సౌకర్యవంతంగా మారనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రవాణా సౌకర్యాల మెరుగుదల ముఖ్యమని,ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్.గ్రామ సర్పంచ్ ఈసంపల్లి హారిక వావిలాల సర్పంచ్ కొండ అర్జున్.ఆర్టీసీ హుజురాబాద్ డిఎం.అధికారులు. ఆయా గ్రామాల సర్పంచ్ లు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేను... అందరి వాడిని







### పార్టీలకు అతీతంగా పట్టణ అభివృద్ధి

### స్వచ్ఛ జమ్మికుంట నా ప్రథమ లక్ష్యం

### శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారిస్తా

### జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

### ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**జమ్మికుంట, ఫిబ్రవరి 18 (నినాదం)**

జమ్మికుంట పట్టణ అభివృద్ధి నా ప్రథమ లక్ష్యమని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని నేను అందరి వాడిని అని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు. మున్సిపల్ చైర్మన్ గా గెలిచిన తర్వాత బుధవారం పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో తన సహోదరి ప్రణీత తో కలిసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా జమ్మికుంట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి అగ్ర నాయకులతో కలిసి పట్టణానికి నిధులు తీసుకొస్తానని అన్నారు.

**సానిటేషన్ అభివృద్ధి నా ప్రథమ కర్తవ్యం**

జమ్మికుంట పట్టణంలో గల ప్రభుత్వ ఆస్పత్రిని మంద పడకల ఆసుపత్రిగా మార్చుతానని దానితో పాటు నాయిని చెరువును మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దుతానని యువత కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాన్ని మినీ స్టేడియం గా మార్చుతానని తెలిపారు. పట్టణంలో శానిటేషన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం లో ఆహ్లాదకరంగా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపడతానని తెలిపారు.

**ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తా**

తాను గెలిస్తే చేస్తానన్న ప్రతి హామీని నెరవేరుస్తానని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. తనపై తన చెల్లెలిపై నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించిన 23వ వార్డు, 24వ వార్డు తోపాటు పట్టణంలోని మిగతా వార్డు ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని ఏ వార్డులో సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ప్రశాంత్ ప్రజలకు తెలిపారు. నేను మీ బిడ్డగా మీకు సేవలు అందిస్తానని పట్టణంలో ఎక్కడ ఏ సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకువస్తే అధికారుల సహకారంతో సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. అభివృద్ధి విషయంలో అధికార పార్టీ తోపాటు బిజెపి సహకారం కూడా తీసుకుంటానని ఇందులో ఎవరికి ఎలాంటి సందేహం అవసరం లేదని మున్సిపల్ చైర్మన్ గా నా బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు.

**ఇంటింటికి తిరుగుతూ... కృతజ్ఞతలు తెలుపుతూ...**

తమను గెలిపించిన 23 వ వార్డు ప్రజలతోపాటు 12వ వార్డు 24 వ వార్డు లో ఇంటింటా తిరుగుతూ వారికి మిఠాయిలు పంచుతూ కృతజ్ఞతలు తెలిపిన మొలుగు ప్రశాంత్, ప్రణీత. ఈ సందర్భంగా వారిని సాదరంగా ఆహ్వానించి అక్కున చేర్చుకుని ఆశీర్వదించిన వార్డు ప్రజలు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలతో పాటు ఆయన సన్నిహితులు అభిమానులు

# నల్లగొండలో రౌడీయిజం, మాదకద్రవ్యాలను ఉక్కుపాదంతో అణచివేస్తాం

## రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ ప్రతినిధి ఫిబ్రవరి 18 (నినాదం):**

నల్లగొండ నల్లగొండ పట్టణంలో రౌడీయిజం, మారక ద్రవ్యాలను ఉక్కు పాదంతో కలిసి వేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనా లు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం నల్లగొండ కార్పొరేషన్ లో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు పారంరోత్సవం, శంకుస్థాపన అనంతరం ఆయన మాట్లాడుతూ . రెండు సంవత్సరాలలో నల్లగొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్ది స్మార్ట్ సిటీ అంటే ఎలా ఉంటుందో చూపిస్తానని పేర్కొన్నా రు. నల్లగొండ నగరాన్ని శాంతి సామర స్యాలకు, ప్రశాంత వాతా వరణానికి నిలయంగా తీర్చిదిద్దుతామని, పేదవాడి అభివృ ద్ధే లక్ష్యంగా పనిచే స్తామని పునరుద్ఘాటించారు. రాబోయే పదేళ్లలో నల్లగొండను ఇండస్ట్రి యల్ హబ్ గా తీర్చిదిద్దు తామని,నల్గొండ పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తా మన్నారు.నల్లగొండ పట్టణంలో పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇ స్తానని, ఇక పై ఆకస్మి క తనిఖీలు చేస్తానని స్ప ష్టం చేశారు. మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు వారి డివిజ న్ లో పరిధిలో సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని సూ చించారు. పట్టణ ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా 24 గంటలు తాగునీరు వచ్చేలా నీటి ట్యాంకులు ని ర్మిస్తున్నామన్నారు.శానిటేషన్, పార్కుల అభివృద్ధి అతి ముఖ్యమని, పట్టణం లో విద్యుత్తు లోవోల్టేజి సమస్య లేకుండా పట్టణం చుట్టూ సబ్ స్టేషన్ నిర్మిస్తు న్నామని లైన్లు మారుస్తున్నామని,రూ. 900 కోట్లతో ఔటర్ రింగ్ రో డ్డు పనులు శరవేగంగా కొన సాగుతున్నాయని తెలిపారు. పట్టణంలోని అంగన్వాడీలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. బొట్టు గూడా పాఠశాల మాదిరిగా నే మరికొన్ని ప్రభుత్వ పాఠశాలల ను అభివృద్ధి చేస్తామని, రూ. 20 కోట్లతో న్యాక్ బిల్డింగు నిర్మాణంలో ఉందని,84 కోట్ల రూపాయల వ్య యంతో నిర్మించిన అడ్వాన్స్ టెక్నా లజీ కేంద్రం పూర్తయిందని చెప్పా రు. ఎస్ఎల్ బి సి ప్రాజెక్టు లైనింగ్ పనులు నిన్నటి నుండి ప్రారంభమయ్యాయని వివరించారు.బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందిస్తున్నా మని, నల్ల గొండ పట్టణంలో లతీఫ్ సాబ్ గుట్ట, బ్రహ్మంగారి గుట్ట ఘాట్ రోడ్లతో పాటు, ఔటర్ రింగ్ రోడ్ ,8 సబ్ స్టే షన్లు నిర్మాణ పనులు జరుగుతు న్నాయని, రాజకీయాలకతీ తం గా పనులు చేయండని తెలిపారు.ప్రజా జీవితంలో పనులే ముఖ్యమని,ఎనభై లక్షల రూపా యల వ్యయంతో అభివృద్ధి చేయనున్న పద్మావతి కాలనీ పార్కు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి, 50 లక్షల రూ పాయలతో అభివృద్ధి చేసే శి వాజీ నగర్ పార్కు పనులకు శంకు స్థాపన చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ జిల్లా కలె క్టర్ బి.చంద్రశేఖర్, ఇంచార్జి అదనపు కలెక్టర్ జగదీష్ రెడ్డి, మాజీ ము న్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మ ల మోహన్ రెడ్డి, బోయపల్లి శ్రీనివా స్, మార్కెట్ చైర్మన్ రమేష్, వంగూ రిలక్ష్మయ్య, అల్లి సుభాస్, పున్న గణేష్ తదితరులు పాల్గొ న్నా రు.





# అభివృద్ధితో అగ్రగామిగా తీర్చిదిద్దుతా

## 30వ డివిజన్ కార్పొరేటర్ కర్రె శ్రీనివాస్

**మంచిర్యాల, ఫిబ్రవరి 18(నినాదం):**

ప్రజా సంక్షేమం ఊపిరిగా, వారి శ్రేయస్సే ముఖ్యంగా పని చేస్తూ ప్రజలతో మమేకమై ప్రజల్లో ఉంటూ నిత్యం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కర్రె శ్రీనివాస్ ని 30వ డివిజన్ ప్రజలు ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించారు. ప్రజలతో సన్నిహితంగా ఉండటం, అందరితో కలిసిమెలిసి వ్యవహరించడం ఆయనకు విశేష ఆదరణ లబించింది. కార్పొరేటర్ గా ప్రమాణ స్వీకరణ ఆనంతరం కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హజరై శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు, శాలువాలతో సన్మానాలు చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కర్రె శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. మంచిర్యాల కార్పొరేషన్ 30వ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధితో అగ్రగామిగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్ ప్రజలు తనను ఆదరించి అండగా నిలిచారని, వారి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సేవే లక్ష్యమని డివిజన్ అభివృద్ధి తన ప్రధాన ధ్యేయం అన్నారు. రోడ్లు, డ్రైనేజీలు మౌలిక వసతులు కల్పిస్తానని. పేర్కొన్నారు. ప్రజల విశ్వాసమే తనకు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. తన గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు డివిజన్ ప్రజలకు దన్యవాదాలు చెప్పారు.

# ఎమ్మెల్యే ఆశీస్సులతో.. డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా





## బొడ్డు స్వప్న-తిరుపతి

**మంచిర్యాల, ఫిబ్రవరి 18(నినాదం):**

ప్రజలతో సన్నిహితంగా ఉండటం, అందరితో కలిసిమెలిసి ఉండటం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో బొడ్డు స్వప్న తిరుపతిను 24వ డివిజన్ ప్రజలు బారీ మెజారిటీతో గెలిపించారు. 24వ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ బొడ్డు స్వప్న-తిరుపతి పేర్కొన్నారు. కార్పొరేటర్ గా ప్రమాణ స్వీకరణ అనంతరం కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో నివాసానికి వచ్చి పూలమాలలు, శాలువాలతో సన్మానాలు చేస్తూ అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించారని వారి ఆశీస్సులతో డివిజన్ ను అద్భుతంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. డివిజన్ ప్రజలు తనను ఆదరించి అండగా నిలిచారని, వారి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సేవే లక్ష్యమని డివిజన్ అభివృద్ధి తన ప్రధాన ధ్యేయం అన్నారు. రోడ్లు, డ్రైనేజీలు మౌలిక వసతులు కల్పిస్తానని పేర్కొన్నారు అర్హులైన పునరావాస కాలనీలు తాళ్లపల్లి సింగాపూర్ ప్రజలకు శ్రీరాంపూర్ ఓసీపీలో ఉద్యోగాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కాలనీలో చిల్డ్రెన్ పార్క్ ఏర్పాటు చేస్తాం. దేవాలయం చుట్టూ కంపౌడ్ వాల్ ఏర్పాటు చేస్తాం. అవసరం ఉన్న చోట బోర్లు ఏర్పాటు చేసి నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటా.

# అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం



## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 18 (నినాదం) :**

జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను ఏ మాత్రం సహించబోమని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. ఇసుక తవ్వకం, రవాణా పూర్తిగా మన ఇసుక వాహనం (ఆన్‌లైన్) బుకింగ్ విధానం ద్వారా మాత్రమే జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆఫ్‌లైన్ వే బిల్లులు లేదా అనుమతులు ఇవ్వకూడదని తహసీల్దార్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆన్‌లైన్ పర్మిట్‌లు లేకుండా ఇసుక రవాణా చేసినట్లయితే సంబంధిత వాహనాలపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల సాలూర మండలంలో రెండు అక్రమ ఇసుక రవాణా వాహనాలు పట్టుబడిన ఘటనలను తీవ్రంగా పరిగణించి, సంబంధిత తహసీల్దార్ కు షోకాజ్ నోటీసు జారీ చేసి వివరణ కోరడం జరిగిందన్నారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేసినచో సంబంధిత తహసీల్దార్, పోలీసు అధికారులు వెంటనే కేసు నమోదు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా కార్యకలాపాల నిరోధానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో కట్టడి చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, అక్రమ ఇసుక రవాణాకు సహకరించే అధికారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన, అక్రమార్కులకు సహకరించినా కఠిన చర్యలు చేపడతామని ఖరాఖండిగా తేల్చి చెప్పారు.

# అల్లు, అట్లీల మూవీ రికార్డు

## అనౌన్స్‌మెంట్ సాంగ్‌కు మిలియన్ వ్యూయర్స్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ ప్రాజెక్ట ఎఎ23. కేవలం ఒక చిన్న అనౌన్స్‌మెంట్ వీడియోతోనే సరికొత్త చరిత్రను సృష్టించింది ఈ కాంబో. అయితే సినిమా కోసం సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఓ పాటను కంపోజ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ పాట ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును అందుకుంది. ఈ పాటకి ఇన్‌స్టాలో 1 మిలియన్ కంటే ఎక్కువ రీల్స్ అందుకున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో ఒక ఇండియన్ ఫిల్మ్ అనౌన్స్‌మెంట్ థీమ్ ఈ స్థాయిలో వైరల్ అవ్వడం ఇదే తొలిసారి అని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ అరుదైన ఘనత సాధించిన సందర్భంగా అల్లు అర్జున్, లోకేష్ కనగరాజ్ కలిసి దిగిన ఫోటో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో తెగ చక్కర్లు కొడుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ షఉటింగ్ 2026లో ప్రారంభం కానుంది.

NINADAM CINEMA



# నాకు శక్తి.. ప్రేరణ అన్నీ సురేఖయే

## భార్య పుట్టిన రోజు చిరు ఎమోషనల్ పోస్ట్

మెగాస్టార్ చిరంజీవి తన సతీమణి సురేఖ పుట్టినరోజు మరియు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్‌ను పంచుకున్నారు. తన సినీ ప్రయాణంలోనే కాకుండా, జీవిత ప్రయాణంలోనూ తనకు అండగా నిలిచిన సురేఖపై తనకున్న అపారమైన ప్రేమాభిమానాలను ఆయన ఈ సందర్భంగా చాటుకున్నారు. 1980 ఫిబ్రవరి 20న వివాహం చేసుకున్న ఈ జంట త్వరలోనే 46వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకోనుండగా, సురేఖ తన విజయాల వెనుక ఉన్న అసలు శక్తి అని చిరంజీవి కొనియాడారు. తన ప్రతి అడుగులో వెంట నడిచిన సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె తమ కుటుంబానికి కేంద్రబిందువని, అందరినీ ప్రేమానురాగాలతో ఒక్కటిగా ఉంచే శక్తి ఆమెకే ఉందని చిరంజీవి పేర్కొన్నారు. తన కుటుంబ సభ్యులను సొంతవారిగా భావించి, తల్లిదండ్రులకు కన్నకూతురిగా మారిపోయిన తీరును ఆయన గుర్తు చేసుకున్నారు. తన సక్సెస్ గురించి ఎవరైనా అడిగితే అది కేవలం తన టాలెంట్ వల్లనో, కష్టం వల్లనో వచ్చినది కాదని, అది పూర్తిగా సురేఖ వల్లే సాధ్యమైందని చిరంజీవి స్పష్టం చేశారు. ఇంటి బాధ్యతలన్నింటినీ ఆమె భుజాన వేసుకోవడం వల్లే తాను ఎటువంటి ఆందోళన లేకుండా వృత్తిపై దృష్టి పెట్టగలిగానని, ఏ సంక్షోభంలోనైనా తమను కలిపి ఉంచే బలం ఆమె అని ఆయన ఎమోషనల్ అయ్యారు. 'నేను ఈ రోజు ఇలా ఉన్నానంటే దానికి కారణం నువ్వే' అంటూ తన మనసులోని మాటను హృద్యంగా పంచుకున్న ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. మెగా అభిమానులు, సినీ ప్రముఖులు సురేఖ కొణిదెల గారికి పెద్ద ఎత్తున పుట్టినరోజు మరియు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# దిి కేరళ స్టోరీ సీక్వెల్... ట్రైలర్ విడుదల

## సంచలనం సృష్టిస్తున్న ట్రైలర్

2023లో బాక్సాఫీస్ వద్ద వివాదాలు సృష్టించిన 'ది కేరళ స్టోరీ' చిత్రానికి సీక్వెల్‌గా 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 27న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో, తాజాగా చిత్ర యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేయగా.. ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో పెను దుమారం రేపుతోంది. మొదటి భాగం కంటే ఈ సీక్వెల్ మరింత వివాదాస్పదంగా, అత్యంత తీవ్రమైన



అంశాలతో రూపొందినట్లు ట్రైలర్ చూస్తుంటే స్పష్టమవుతోంది. రాబోయే 25 ఏళ్లలో భారత్ ఇస్లామిక రాజ్యంగా మారుతుంది అనే వివాదాస్పద డైలాగ్‌తో ఈ ట్రైలర్ ప్రారంభంకాగా.. ఈసారి దర్శకుడు కామాఖ్య నారాయణ్ సింగ్ కథను కేవలం కేరళకే పరిమితం చేయకుండా.. రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్నట్లు చెబుతున్న బలవంతపు మత మార్పిడిలు, లవ్ జిహాద్ వంటి అంశాలను ఇందులో చూపించారు. నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించిన ఈ చిత్రంలో గతంలో నటించిన అదా శర్మ స్థానంలో ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రలు పోషించారు. మత మార్పిడికి నిరాకరించిన యువతులను చిత్రహింసలకు గురిచేయడం, బలవంతంగా గొడ్డు మాంసం తినిపించడం వంటి కఠినమైన దృశ్యాలను మేకర్స్ ఈ ట్రైలర్‌లో పొందుపరిచారు. అయితే ఈ ట్రైలర్‌పై కేరళ నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ముఖ్యంగా బలవంతంగా గొడ్డు మాంసం తినిపించే సన్నివేశంపై వారు మండిపడుతున్నారు. కేరళలో బీఫ్‌ను అందరూ ఇష్టంగా తింటారని, ఎవరికీ బలవంతంగా తినిపించాల్సిన అవసరం లేదని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.




# బాలీవుడ్ వైపు కాంతారా బ్యూటీ?

గతేడాది 'మదరాసి', 'కాంతార 2' లాంటి చిత్రాలతో మంచి విజయాన్ని అందుకుంది కథానాయిక రుక్మిణీ వసంత్. చిత్రపరిశ్రమకు వచ్చిన తక్కువ రోజుల్లోనే భాషతో సంబంధం లేకుండా అవకాశాల్ని అందుకుంటోన్న ఈ భామ.. బాలీవుడ్‌లో తన తొలి చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. 'కిల్' ఫేమ్ నిఖిల్ నగేశ్ భట్ దర్శకత్వంలో హిందీ హీరో కార్తిక్ ఆర్యన్ ఓ చిత్రంలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో కథానాయికగా రుక్మిణీని ఎంపిక చేసినట్లు సమాచారం. స్క్రిప్ట్ ఇంకా ప్రారంభ దశలోనే ఉందని, త్వరలో నటీనటుల వివరాలతో ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశాలున్నాయని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. టీ సిరీస్ నిర్మాణంలో రాబోతున్న ఈ సినిమాతో రుక్మిణి, కార్తిక్‌ల జోడీ మెరుపులు ఎలా ఉంటాయో తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# చాలాకాలం రుచి, వాసన శక్తిని కోల్పోయా: మమ్ముట్టి



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి తన అనారోగ్యంపై వస్తున్న వార్తలపై తొలిసారి స్పందించాడు. గత ఏడాది జూన్ సమయంలో ఆయన అనారోగ్యానికి గురై దాదాపు నాలుగు నెలల పాటు సినిమాలకు విరామం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి తొలిసారిగా మీడియాతో మాట్లాడారు. తాను చాలా కాలం పాటు రుచి, వాసన చూసే శక్తిని కోల్పోయానని, ఇప్పుడిప్పుడే నెమ్మదిగా ఆ ఇంద్రియ జ్ఞానాన్ని తిరిగి పొందుతున్నానని తెలిపారు.



# ప్రేమాభిషేకానికి 45 ఏళ్లు

అక్కినేని నాగేశ్వరరావు నటించిన చిత్రాల్లో ఎప్పటికీ గుర్తుండిపోయే ఐకానిక సినిమా 'ప్రేమాభిషేకం'. అప్పట్లో ఇది సిల్వర్ జూబ్లీ జరుపుకుంది. దేవదాసు తరవాత మళ్లీ అంతటి సినిమాగా ప్రాచుర్యం పొందింది. ఈచిత్రం విడుదలై 45 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ ప్రత్యేక వీడియోను పంచుకుంది. లక్షల మంది హృదయాల్లో ఏఎన్నార్ ఎప్పటికీ జీవించే ఉంటారని పేర్కొంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787